ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 13, డిసెంబర్ 2025 | 16 పేజీలు





16వ పేజీలో...

# ముక్కోటికి అన్ని ఏర్పాట్లు చేయాలి

తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంకు విచ్చేయనున్న భక్తులు

వసతి, ఏర్పాట్లపై ఈనెల 15న సమీక్ష

గోడ పత్రిక ఆవిష్కరించిన కలెక్టర్

# ప్రచారానికి తెర.. ప్రలోభాలకు.. ఎర!

ముగిసిన రెండో విడత ఎన్నికల ప్రచారం

గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ ,వార్డు మెంబర్ అభ్యర్థులు వారి వారి గెలుపుకై ఎక్కువ హామీల ఇవ్వడంతో పాటు ఎక్కువ డబ్బు ఖర్చు చేయడం వారి గెలుపే ధ్యేయంగా ఒకరు కంటే ఒకరు వ్యూహాలు పన్నడం ఓటర్ల ఇండ్లలోకి అనేక మార్లు వెళ్లడం కొందరు కాళ్ళు మొక్కడంతో ఓటర్లు ఎవరికి ఓటు వేయాలని అయోమయంలో ఉన్నారు.

- ప్రతి గ్రామంలో ఓటర్లకు డబ్బులు మద్యం పంపిణీ
- వారం నుండే మొదలైన దావతులు
- సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులు ఓటర్లకు 500, వెయ్యి పైననే పంపిణీ
- ప్రతి గ్రామంలో యువత వెంటనే అభ్యర్థుల ప్రదక్షిణాలు
- అభ్యర్థుల గెలుపులో యువతనే కీలకం కానున్న వైనం
- పోటా పోటీ ప్రచారాలతో బంధు వర్గాలలో విభేదాలు అభ్యర్థులు
- భూములు కుదువ పెట్టి డబ్బులు అప్పులు తెచ్చి ప్రచారాలు
- ఒకరి కంటే ఒకరు ఎక్కువ హామీలు డబ్బు ఖర్చులు
- అభ్యర్థుల ఎక్కువ హామీలు డబ్బు ఖర్చులతో అయోమయంలోఓటర్లు




వివరాలు లోపలి పేజీల్లో...

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- 156 పంచాయతీలు
- 1392 వార్డులు
- నేడు సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ



2వ పేజీలో...

# రేపే రెండో విడత.. పోలింగ్

కొత్తగూడెం, ప్రభాతవార్త:

తొలి విడత పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేసిన అధికారులు రెండో విడత పోలింగ్కు సర్వం సిద్ధం చేశారు. రెండో విడత ఎన్నికల నిర్వహణలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుండి ప్రచారం ముగిసింది. జిల్లాలోని ఏడు మండలాల్లో రెండో విడత ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం తగిన ఏర్పాట్లు పూర్తి చేసింది. మొత్తం 156 పంచాయితీలు, 1392 వార్డులకు గాను 1392 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. శనివారం ఆయా మండల కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేయనున్నారు. ఆదివారం ఉదయం ఏడు గంటల




16లో..

# చేతిలో చెయ్యేసి చెప్పన్నా... మీ ఓటు నాకేనని

- నేను నాయకుడిని కాదు.. మీ సేవకుడిని ..
- ఇచ్చిన మాట తప్పనని ప్రమాణాలు ..
- అడిగినోళ్లకు మందు, బిర్యానీతో విందులు ..
- పంచాయతీ ప్రచారపర్వంలో ప్రలోభానిదే హవా

జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 12

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జూలూరుపాడు మండలంలో మూడవ విడత ఈ నెల 17వ తేదీన పోలింగ్ జరగనుంది. అభ్యర్థులు తమ ప్రచారం

# రేపే రెండో విడత పోలింగ్

(మొదటి పేజీ తరువాయి..)

నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ ప్రక్రియ మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు, ఆ తర్వాత ఫలితాలు వెల్లడించనున్నారు. ఇందుకోసం పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు.

**రెండవ విడతలో మండలాలు ఇవే...**

రెండో విడత పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు సంసిద్ధులయ్యారు. అన్నపురెడ్డిపల్లి మండలంలో 10 పంచాయతీలు 98 వార్డులు ఉన్నాయి. వీటికి గాను 98 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అశ్వారావుపేట మండలంలో 27 పంచాయతీలు, 234 వార్డులు ఉన్నాయి. వీటి కోసం 234 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. అదేవిధంగా చండ్రుగొండ మండలంలో 14 పంచాయతీలు, 134 వార్డులకు గాను 134 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు చుంచుపల్లి మండలంలో 18 పంచాయతీలు, 168 వార్డులకు గాను 168 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా దమ్మపేట మండలంలో 31 పంచాయతీలు, 290 వార్డులు ఉన్నాయి. వీటి కోసం 290 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, ములకలపల్లి మండలంలో 20 పంచాయతీలు, 186 వార్డులకు గాను 186 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పాల్వంచ మండలంలో 36 పంచాయితీలు, 282 వార్డులు ఉండగా 282 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం రెండో విడత పోలింగ్ జరుగునున్న ఏడు మండలాల్లో 156 పంచాయతీలు, 1392 వార్డులకు ఆదివారం ఎన్నికలు జరుగునున్నాయి. వీటికోసం 1392 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**నేడు పోలింగ్ మెటీరియల్ పంపిణీ...**

లడ్డు పెడతా పంచాయతీ ఎన్నికల ప్రక్రియలు భాగంగా ఆదివారం జరగనున్న పోలింగ్ ప్రక్రియ కోసం శనివారం అన్ని మండల కేంద్రాల్లో సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేయనున్నారు. ఇందుకోసం అధికారులు తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు రోట్లో వారీగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సిబ్బంది వారితో పాటు సామాగ్రిని తరలించేందుకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు. శనివారం రాత్రి కల్లా అధికారులు సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఆదివారం ఉదయమే 7 గంటల కల్లా అన్ని ఏర్పాట్లు చేసి పోలింగ్ ప్రక్రియను ప్రారంభించనున్నారు.

**ముగిసిన ప్రచారపర్వం**

రెండో విడత ఎన్నికలు జరగనున్న ఏడు మండలాల్లో శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచార ప్రక్రియ ముగిసింది గత నాలుగు ఐదు రోజులుగా పంచాయతీల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంతో పాటు ఆటల ద్వారా మైక్ సౌండ్ లతో పాటల ద్వారా తమ అభ్యర్థుల గెలుపు కోసం తీరక రీతిలో ప్రచారం చేశారు నాలుగైదు రోజుల సందడిగా ఉన్నాయి. శుక్రవారం సాయంత్రం ఐదు గంటలు దాటిన తర్వాత మూగబోయాయి. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం సమయం ముగిసిన తర్వాత ఎవరైనా ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామంటూ అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో ఏ అభ్యర్థులు సాయంత్రం తర్వాత ప్రచారం చేయలేదు.

# పంచాయతీ ఎన్నికల సందర్భంగా పోలీసుల కవాతు

సీఐ రవికుమార్

బయ్యారం,ప్రభాత వార్త,డిసెంబర్ 12




నిత్యం ప్రజల శాంతి భద్రతలను కాపాడటమే లక్ష్యంగా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోలీస్ అధికారులు 24 గంటలు పనిచేస్తారని సిఐ రవికుమార్ అన్నారు.శుక్రవారం బయ్యారం మండల కేంద్రం, సింగారం గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పోలీస్ కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 14న రెండో విడత పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరపాలని ఏదైనా సమస్య ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి గాంధీ సెంటర్ మీదుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గుండా బస్టాండ్ సెంటర్ వరకు కవాతును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం ఎస్సై తిరుపతి,గార్ల ఎస్సై సాయికుమార్, గార్ల సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది ఏఎస్సైలు,హెడ్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తాం.. ఆశీర్వదించండి

-లేడీస్ పర్సు గుర్తుకు ఓటేసి గెలిపించండి

బయ్యారం,డిసెంబర్12,ప్రభాతవార్త:



బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే అభివృద్ధి పనులు చేస్తామని వజ్జ సమత అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో వారు మాట్లాడుతూ బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ, సిపిఎం పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వజ్జ సమత లేడీస్ పర్సు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బయ్యారం ఓటర్లను కోరారు. ప్రచారం చివరి రోజు ముగుస్తుండడంతో గ్రామాల్లో రాజకీయ పరిణామాలు ఉత్కంఠం భరితంగా మారుతున్నాయి. బరిలో ఉన్న సర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్, రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత బస్సు, సన్నబియ్యం, వరికి బోనస్, సిఎం రిలీఫ్‌ఫండ్, ఇందిరమ్మ చీరెలు, డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు వంటి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే గ్రామంలోని ప్రధాన సమస్యలైన సీసీరోడ్డు, పారిశుధ్యం, వీదిలైట్లు, మిషన్ భగీరథ నీరు అన్ని కాలనీలకు సరఫరా అయ్యేవిధంగా చూస్తానని హామి ఇస్తూ తనదైన శైలిలో ప్రచారం నిర్వహించారు. తనకు కేటాయించిన లేడీస్ పర్సు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

# జగ్గుతండ గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

-అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసిచూపిస్తా

-సర్పంచ్ అభ్యర్థి మూడ్ అమల

బయ్యారం,డిసెంబర్12,ప్రభాతవార్త:

ప్రజా సేవ చేయాలనే సంకల్పం, అభివృద్ధి చేయాలనే ఆకాంక్ష తప్ప తమకు ఎలాంటి స్వార్థపూరిత లక్ష్యాలు లేవని ఆశీర్వదించి అవకాశమిస్తే జగ్గుతండ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని సిపిఎం,



సిపిఐ పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ జగ్గుతండ గ్రామ సర్పంచ్ అభ్యర్థి మూడ్ అమల అన్నారు. బ్యాట్ గుర్తుపై పోటీచేస్తున్న తాను ప్రచారంలో ప్రత్యర్థుల కంటే ముందున్నానని తెలిపారు. గ్రామ సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉందని, గ్రామంలో హైమాస్ లైట్స్, డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని, పారిశుధ్య సమస్యలకు పరిష్కారం చూపి అవసరం ఉన్న చోట సీసీ రోడ్లు వేసి శాశ్వత పరిష్కారం చూపిస్తానన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా గ్రామ అభివృద్ధి కోసం నిజాయితీగా ప్రజాసేవ చేసి గ్రామాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేస్తున్నానని అన్నారు. వృద్ధుల కోసం, యువత కోసం మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ చేస్తానన్నారు. ఆదరించి ఆశీర్వదిస్తే ప్రజలు గుర్తుంచుకునేలా ప్రజాసేవ చేస్తానని, దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించే విధంగా అభివృద్ధి పనులు చేస్తానని మూడు అమల ప్రజలకు హామి ఇచ్చారు. బ్యాట్ గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

# ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

ఎస్సై ప్రవీణ్ కుమార్

ప్రభాత వార్త,చిన్న గూడూరు,డిసెంబర్ 12



గ్రామాలలో నిర్వహించే గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని చిన్న గూడూరు ఎస్సై ప్రవీణ్ కుమార్ కోరారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగం చుకోవాలని గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు పోలీసు శాఖ తరఫున అన్ని ఏర్పాటు చేసి భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపాడు.ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియో గించుకోవాలని ఎవరు కూడా శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ఉండాలని ఎన్నికల నిబంధనలను ఎవరు అయినా ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని,అందుకే ప్రతి ఒక్కరూ ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలియజేశారు.

# దివ్యాంగులకు పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త :

స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్లో నిలబడకుండా నేరుగా ఓటు వేసేలా ఏర్పాట్లు చేసి ఎన్నికల అధికారులు సహకరించాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు పెద్ద బోయిన శ్రీనివాస్ యాదవ్ కోరారు. అలాగే దివ్యాంగులకు వృద్ధులకు వీల్ చైర్ సౌకర్యం కల్పించి త్వరగా ఓటు హక్కు కల్పించుకునే అవకాశం ఇవ్వాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. దివ్యాంగులందరూ తమ ఓటును తప్పకుండా ఉపయోగించుకోవాలని కోరారు.

# కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించండి

-గ్రామాభివృద్ధికి పాటుపడదాం

-బయ్యారం సర్పంచ్ అభ్యర్థి దనసరి కోటమ్మ

బయ్యారం,డిసెంబర్12,ప్రభాతవార్త:



బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ బీజేపీ పార్టీ బలపర్చిన స్వతంత్ర్య అభ్యర్థినిగా దనసరి కోటమ్మ బరిలో నిలిచినప్పటి నుండి గ్రామంలో ఎన్నికల వేడి పెరిగింది. గతంలో బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా గ్రామానికి చేసిన సేవలను ప్రజలు గుర్తుచేసుకుంటూ కోటమ్మ ప్రచారానికి విశేష స్పందన లభిస్తుంది. గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేశారు. సర్పంచ్‌గా పనిచేసిన రోజుల్లో అభివృద్ధి పథకాలు సాకారం చేయడంలో కోటమ్మ కీలకపాత్ర పోషించి గ్రామంలో కీలక సమస్యలను పరిష్కరించారు. సీసీరోడ్లు గ్రామవ్యాప్తంగా, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సరఫరా సమస్యల పరిష్కారం చూపారు. రైతుల సమస్యలపై వెంటనే స్పందించి వ్యవసాయానికి నిరంతర సహకారం అందించి నాయకురాలిగా పేరుతెచ్చుకున్నారు. మరల నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే ఐమాక్స్ లైట్లు, గ్రామవ్యాప్తంగా డ్రైనేజీ, కుక్కల సమస్యకు పరిష్కారం చూపి మరింత అభివృద్ధి చేపడుతామని హామి ఇచ్చారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

-ఎమ్మెల్యే కోరం కనకయ్య

గార్ల,డిసెంబర్12,ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం గార్లలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ గార్ల మేజర్ గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలంటే సిపిఐ, ప్రజాసంఘాలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిని బానోత్ పార్వతిని గెలిపించడం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. గత పదేళ్ల అభివృద్ధికి దూరంగా ఉండగా కాంగ్రెస్ పార్టీ



అధికారంలోకి రాగానే సిఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. చదువుకొని ప్రజల మధ్యలో ఉంటున్న పార్వతిని కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వార్డు సభ్యులను అధిక స్థానాల్లో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండలపార్టీ అధ్యక్షుడు రామారావు, జిల్లా నాయకులు వెంకట్‌రెడ్డి, నాయకులు బన్సిలాల్, హతిరాంనాయక్, నాగేశ్వరరావు, కృష్ణ, పాషా, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుని గ్రామ అభివృద్ధిని సాధించండి



**కామేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్య ర్థుల ను గెలిపించుకొని గ్రామాల అభివృ ద్ధికి సహకరించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,రాష్ట్ర కాంగ్రెస్ నాయకు లు,రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు ర్నారెడ్డి గోపాల్ రెడ్డి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు,మాజీ జెడ్పీటిసి మేకల మల్లి బాబు యాదవ్, షేక్ ఫతే మహమ్మద్,ధనియాకుల హను మంతరావు,మద్దినేని రమేష్ బాబు పి లుపునిచ్చారు.గ్రామపంచాయతీ ఎన్నిక లలో రెండో దశ పోలింగ్ కు శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచార ప ర్వం ముగియనుండడంతో నాయకులు చివరిగా ఆయా ప్రాంతాలలో సుడిగాలి పర్యటన జరిపి ప్రచారం నిర్వహించారు. కామేపల్లి మండలంలో పండితాపురం, నెమలిపురి,మండలంలోని ఇతర గ్రామా లలో నాయకులు పర్యటించి ప్రసంగించా రు.ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి జరగా లంటే మంచి నాయకుడిని ఎన్నుకోవాల ని,అధికార పార్టీ అయి ఉంటే నిధులు ఆ గ్రామాలకు మామూలుగా వచ్చే నిధు లు కంటే ఎక్కువగా వచ్చే అవకాశం ఉం దని,వాటి ద్వారా పెండింగ్ లో ఉన్న అం తర్గత రోడ్లు,వీధి దీపాల నిర్వహణ, డ్రైనే జీ వ్యవస్థ, తాగునీరు సాగునీరు లాంటి గ్రామ సమస్యలను పరిష్కరించుకోవచ్చని, వివరించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ సర్పంచ్ అభ్యర్థి ధరావత్ అనురాధ, మండల అధ్యక్షులు గింజల నరసింహారె డ్డి,బానోతు నరసింహ నాయక్, ధనియా కుల మాధవరావు,షేక్ రబ్బానీ పాషా, కొమ్మినేని శ్రీనివాసరావు, గుజ్జర్లపూడి రాంబాబు,దమ్మాలపాటి సత్యనారాయ ణ,ఇమ్మడి రామనాథం,మేకల మల్లికార్జున రావు,దొడ్ల వేణు,ఉప్పుగండ్ల వీరభద్రం, దండగల దేవేంద్ర,జక్కంపూడి వెంకటే శ్వర్లు, బోడ శ్రీను,బోడ శంకర్, మేకల లక్ష్మీనారాయణ,ధరావత్ లాలు,దొడ్డ పరమేష్,భూక్య అరుణ, మొగిలి శ్రీను బండి ఉపేందర్, బానోతు రామచంద్రు చల్ల మల్లయ్య,గుగులోతు బావ్ సింగ్, చల్ల స్వాతి, దిండిగల శబరి నాథ్, తీరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, జన్నారపు లింగయ్య, బానోతు స్వర్ణకుమారి, నాగండ్ల జగ్గయ్య,కాంగ్రెస్ కార్యకర్తలు,అభిమానులు భారీగా పాల్గొ న్నారు.

## చెల్లని చెక్కు కేసులో 6 నెలలు జైలు

**ఖమ్మం లీగల్ డిసెంబర్ 12 (ప్రభాతవార్త)**

ఖమ్మం పట్టణం నకు చెందిన మాలతి కి చెల్లని చెక్కు కేసులో 6 నెలలు జైలు శిక్షతో పాటు నిందితురాలు పిర్యాదికి నష్టపరిహారం క్రింద రెండు లక్షలు రూపాయలు ను చెల్లించాలని ఖమ్మం రెండవ అధనపు ప్రధమ శ్రేణి కోర్టు న్యాయాధికారి వి. బిందుప్రియా శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఖమ్మం పట్టణం న కుచెందిన పిర్యాది జి. జి. రామారావు వద్ద నిందితురాలు తన కుటుంబ అవసరాల నిమిత్తం 192022 నాడు రెండు లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని రిసిపిట్ వ్రాయించి ఇచ్చినది. పిర్యాది తన ఋణం తిరిగి చెల్లించమని నిందితురాలని ఒత్తిడి చేయగా 8102022 నాడు 2 లక్షల రూపాయలకు చెక్కు జారి చేసినది. పిర్యాది తన బ్యాంక్ ఖాతాలో చెక్కు జమ చేయగా నిందితురాలి ఖాతా లో సరిపడ డబ్బులు లేకపోవడంతో చెక్కు తిరస్కరణ కు గురైనది. పిర్యాది తన న్యాయవాది అయిన షేక్. జానీ ద్వారా లీగల్ నోటిస్ జారీ చేసి కోర్టులో ప్రైవేటు కేసు దాఖలు చేశారు. కేసును విచారించిన న్యాయాది కారి నిందితురాలు పై నేరం ఋజువు కావడంతో పైవిధంగా శిక్ష విధిస్తు తీర్పు చేప్పారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్న ప్రభుత్వ ఉద్యోగులు




**ఎకామేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు కామేపల్లి మండల ప్ర జా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసి న పోస్టల్ బ్యాలెట్ వినియోగ కేంద్రంలో 96 శాతం మంది ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది శుక్రవారం తమ ఓటు హక్కును వినిగించుకున్నారు.సర్పంచ్ అభ్యర్థులకు 250 మంది,వార్డుల అభ్యర్థులకు 231 మంది ఓటు హక్కును వినియోగించారు. మొత్తం 260 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం కొరకు దరఖాస్తు చేసుకోగా వారిలో 96 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది.వివిధ కారణాలతో మిగిలిన వారు ఓటు హక్కు ను వినియోగించుకోలేదు.పోలింగ్ ప్రక్రియ ను ఎంపీడీవో జి.రవీందర్, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఏ ఎస్ ఓ మాగునూరి నాగర్జున పర్యవేక్షించారు.ఎటువంటి అ వాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా ఎస్సై పి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కాగా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే వజ్రా యుధమని ఉపాధ్యాయుడు జి.బాల్య, ఫారెస్ట్ ఉద్యోగి బి.చందర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ప్రతి ఓటరు విధిగా ఓటు హ క్కును వినియోగించుకోవాలని వారు కోరారు.

## నేరాలు-దారుణాలు

## స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం పట్ల కట్ల హర్షం.

**వైరా టౌన్ డిసెంబర్ 12 (ప్రభాతవార్త)**



తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడత ఎన్నికల్లో మైనార్టీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించడం పట్ల పిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తద్వారా వారి జీవన స్థాయి ప్రమాణాలను పెంచడంతో ముందుందని దీనివల్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలిచి కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులను పెద్ద ఎత్తున గెలిపించారని గెలిచిన సర్పంచులకు మరియు వార్డ్ మెంబర్లకు వారు అభినందనలు తెలియజేశారు.

## ఒక్క అవకాశం ఇచ్చి చూడండి అభివృద్ధి చేసి చూపిస్తా



**కామేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:**

ఒక్క అవకాశం ఇచ్చి చూడండి అభివృద్ధి చేసి చూపిస్తానని కామేపల్లి మండలం రామకృష్ణాపురం పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుగులోత్ బుజ్జి రాందాస్ నాయక్ స్పష్టం చేశారు.ప్రచారం చివరి రోజైనా శుక్రవారం ఆర్కేపురం పంచాయతీ పరిధిలోని హరిచంద్రపురం, శ్రీరామ్ నగర్, రామకృష్ణాపురం గ్రామాల లో భారీ ర్యాలీ నిర్వహించారు.ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించి తనకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వారి ప్రచార కార్యక్రమానికి ప్రజల నుండి స్పందన లభించింది.ప్రజలే తనకు దేవు ళ్ళని,పంచాయతీ అభివృద్ధియే తన అం తిమ లక్ష్యం అన్నారు.ప్రజలకు ఎల్లప్పు డూ వెన్నంటి ఉంటానని వారి కష్టసుఖా ల్లోనూ పాలుపంచుకుంటానని తెలిపారు. ప్రజలు ఎన్నికల్లో ఆదరించి గెలిపించాల ని కోరారు.పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రభా గాన నిలుపుతాన ని అన్నారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపా యాలను కూడా కల్పిస్తానని తెలి పారు.ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అజ్మీర లక్ష్మణ్, గిరిజనులు,యువజనులు,అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారి కోటి 88 లక్షలకు దివాలా పిటిషన్

**ఖమ్మం లీగల్ డిసెంబర్ 12 ప్రభాతవార్త:**

ఖమ్మం పట్టణం రస్తోగినగ ర్ ప్రాంతానికి చెందిన తాళ్లూరి వెంకటేశ్వరరావు ఖమ్మం పరిసర ప్రాంతాల్లో కూరగాయల వ్యాపారంతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు వ్యాపార అభివృద్ధి కొరకు స్నేహితులు సన్నిహితుల వద్ద నుండి అధిక వడ్డీలకి ఋణాలు తీసుకున్నాడు ఋణదాతలు ఒత్తిడి చేయడంతో వ్యాపారంలో నష్టాలు రావడంతో మొత్తం 12 మంది ప్రతివాదుల పై ఖమ్మం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో తన న్యాయవాది ఆనం చిన్ని రామారావు ద్వారా శుక్రవారం దివాలా పిటిషన్ కోటి 88లక్షలకు దాఖలు చేశారు

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే.మాలోతు

**ఏన్కూరు,డిసెంబర్12, ప్రభాత వార్త :**

ఏన్కూరు గ్రామానికి చెందిన గాయత్రి హాస్పిటల్ డాక్టర్ కొ లిశెట్టి నరేష్..తమ్ముడు కొలిశెట్టి రమేష్..ప్రసన్న దంపతుల చిరంజీవి చిన్నారి పుట్టు వెంట్రుకల కార్యక్రమము శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం ప్రాంగణంలో జరిగింది. శా సనసభ్యులు రాందాస్ నాయక్ హాజరై చిన్నారిని ఆశీర్వ దించారు.అదేవిధంగా.. పువాళ్ల దుర్గాప్రసాద్..సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటే శ్వరరావు..వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్. స్వర్ణ నరేందర్..గిద్దగిరి సత్యనారాయణ..మే డా ధర్మారావు..తాళ్లూరి అప్పారావు..జాగర్లమూడి రంజిత్.పాశ వెంకటేశ్వ ర్లు..నల్లమల శివ..పంతగాని నరేష్..నరేష్ జాదవ్ ఆశీర్వ దించారు.

# బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

**వైరా టౌన్ డిసెంబర్ 12 (ప్రభాతవార్త)**

వైరా మండలాన్ని బాల్యవివాహ రహితంగా మార్చడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మధు జూనియర్ కళాశాల నందు బాల్యవివాహాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ బాల్య వివాహాలను 2030 కల్లా జిల్లాలో పూర్తిగా నిర్మూలించడానికి గత రెండున్నర సంవత్సరాలుగా సంబంధిత ప్రభుత్వ శాఖల సహకారంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ బాల్ వివాహ ముక్త్ భారత్ లో భాగంగా వందరోజుల ప్రచార కార్యక్రమాన్ని నిన్న




కేంద్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి అన్నపూర్ణాదేవి విజ్ఞాన్ భవన్ ఢిల్లీ నందు ప్రారంభించారని తెలిపారు. బాల్య వివాహాలు అనేవి బాలికల యొక్క విద్య ఆరోగ్యం మరియు జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని కావున వివాహం చేసే ముందు తల్లిదండ్రులు ఆలోచించాలన్నారు. బాల్య వివాహం చేయడం వల్ల నూరు శాతం నష్టాలు తప్ప ఎటువంటి లాభం లేదని పేర్కొన్నారు. వందరోజుల ప్రచార ఉద్యమంలో ప్రజలు ప్రభుత్వ అధికారులు



యువత ఇలా ప్రతి ఒక్కరు సహకరించాలని తద్వారాన్ని బాల్య వివాహాలు లేని ఖమ్మం జిల్లాను 2030 లోపే చూడవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం బాలబాలికల తోటి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ , పారా లీగల్ వాలంటీర్ మాధవి లత, మధు కళాశాల సెక్రటరీ మల్లంపాటి వీరభద్రరావు, కరస్పాండెంట్ రంజిత్, ప్రిన్సిపాల్ రాంబాబు, చారి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వీరస్వామి మృతి పార్టీకి తీరని లోటు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు రవికుమార్

దుమ్ముగూడెం .ప్రభాత వార్త

దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ రేసు వీరస్వామి మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బండారి రవికుమార్ అన్నారు కొత్తపల్లికి చెందిన మాజీ సర్పంచ్ రేసు వీరస్వామి (75) గురువారం రాత్రి అనారోగ్యంతో



మృతి చెందాడు భౌతికకాయాన్ని సిపిఎం పార్టీ నాయకులు శుక్రవారం సందర్శించి సిపిఎం పార్టీ జెండాను భౌతికకాయంపై కప్పి ఆయనకు నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో సామాన్య సిపిఎం కార్యకర్తగా పార్టీలో పనిచేసి కొత్తపల్లి సర్పంచిగా విధులు నిర్వహించి ఏజెన్సీలోని రహదారి సౌకర్యం విద్యుత్ మంచినీటి సౌకర్యం కోసం కృషి చేశారని ఆయన స్ఫూర్తితో యువత ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు వీరస్వామి కుటుంబానికి సానుభూతిని సంతాపాన్ని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్ ఏజే రమేష్ కారం పుల్లయ్య మర్మం చంద్రయ్య సర్నియ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ఏ ఎస్ పి నుండి సోంది మల్లు దొర బహిష్కరణ

దుమ్ముగూడెం. ప్రభాతవార్త

ఆదివాసి సంక్షేమ పరిషత్ సన్నఘ నుండి ఆ సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీ సోంది మల్లుదొరను బహిష్కరిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు జిల్లా కార్యదర్శి నూప సీతయ్యలు శుక్రవారం తెలిపారు ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం సింగవరం గ్రామంలో శుక్రవారం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సంఘానికి వ్యతిరేకంగా ప్రవర్తించినందుకు సన్నఘ నుండి బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు కురసం రవి వరస వెంకటేష్ పాయం కాంతారావు వరుస రమేష్ కల్లూరి ఉమా తదితరులు పాల్గొన్నారు

## ఎస్టీ ఎస్సి కేసు కొట్టివేత

దుమ్ముగూడెం. ప్రభాతవార్త

దుమ్ముగూడెం మండల పరిధిలోని కేశవపట్నం గ్రామానికి చెందిన 8 మంది నిందితులపై 2020 సంవత్సరంలో ఒక గిరిజన మహిళ పెట్టిన ఎస్టీ ఎస్సి కేసును ఖమ్మం మూడవ అదనపు జిల్లా జడ్జి కోర్టు శుక్రవారం కొట్టివేసింది ఎటపాక మండలం లక్ష్మీ ్మపురం గ్రామానికి చెందిన గిరిజన మహిళ ఒక భూ వివాదంలో కేశవపట్నం గ్రామానికి చెందిన 8 మంది పై దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్టీ ఎస్సీ కేసు నమోదు అయింది వాదనలు విన్న కోర్టునేరము ఋజువుకానందున అట్టి వ్యక్తులపై నమోదు అయిన కేసును కొట్టివేశారు

## కొత్త నాయకత్వం మంచిదే...

### జెండా మోసిన కార్యకర్తలను విస్మరించొద్దు

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు

### కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకొని బిఆర్ఎస్ కు ఊడిగం చేసిన వారి పై చర్యలు తప్పవు

### టీజీఎఫ్డీసీ చైర్మన్ పొదెం వీర

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :

భద్రాచలం నియోజకవర్గంలో జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను విజయం సాధింపజేసిన ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం పాత మార్కెట్ వద్ద గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పొదెం వీరయ్య మాట్లాడుతూ... పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్యకర్తలకు నాయకులు ఎల్లప్పుడూ అత్యధిక ప్రాముఖ్యత ఇవ్వాలని, కార్యకర్తలే పార్టీ బలం, పార్టీ ఆధారం, పార్టీ భవిష్యత్తు అని స్పష్టం చేశారని, అధికారంలో ఉన్నా, లేనప్పటికీ పార్టీ పతాకాన్ని ఎత్తిపట్టిన నిజాయితీగల సీనియర్ కార్యకర్తలు, స్థానిక నాయకులకు సముచిత గౌరవం, స్థానాలు ఇవ్వడం పార్టీలో శిస్తు, ఐక్యత కోసం అత్యవసరమని తెలిపారు.కొత్త నాయకత్వం మంచిదే కాని,పార్టీని కష్టకాలంలో జండా మోసిన కార్యకర్తలను విస్మరించడం పార్టీకి చాలా పెద్ద నష్టం అని హితవు పలికారు. ఇటువంటి పరిస్థితులు కొనసాగితే పార్టీ విచ్ఛిన్నమయ్యే ప్రమాదం ఉన్నదని, అది ఎవరికి కూడా మేలు కాదని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. అదేవిధంగా చర్ల మండలాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... చర్ల మండలంలో జరిగిన మేజర్ గ్రామపంచాయతీ మరియు ఇతర పంచాయతీల ఎన్నికల్లో కొంతమంది కాంగ్రెస్ నాయకులు అని చెప్పుకుంటూ బహిరంగంగా భారాస అభ్యర్థులకు ఊడిగం చేయడం తాను అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నానని వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ అధికారికంగా బలపరిచిన అభ్యర్థులు ఉన్నప్పటికీ, తమ పార్టీకి చెందిన కొందరు నాయకులు ప్రత్యర్థి పార్టీ అభ్యర్థుల పక్షాన నిలబడి, కాంగ్రెస్ కార్యకర్తలను అవమానించే విధంగా వ్యవహరించడం అంగీకారయోగ్యం కాదని అన్నారు.ఒక మేజర్ పంచాయతీలో మాత్రమే కాకుండా మండలంలోని పలు గ్రామపంచాయతీలలో నిజాయితీగల కాంగ్రెస్ కార్యకర్తలు ఎక్కడ నిలబడ్డా అక్కడ వారిని ఇబ్బందులకు గురి చేసిన ప్రతి సంఘటనను పార్టీ గమనంలో ఉంచుకుంటుంది అని స్పష్టం చేశారు.ఇలాంటి వ్యవహారాలు మళ్లీ పునరావృతమైతే,వ్యవస్థలో వ్యక్తుల కంటే పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలే ముఖ్యమని,వారి మనోభావాలు దెబ్బతినే పరిస్థితి రానీయనని ఆయన హెచ్చరించారు.కార్యకర్తలు ధైర్యంగా, ఐక్యతతో నిలబడితేనే పార్టీ ఒకే తాటిపై నడుస్తుందని,అవసరమైతే కార్యకర్తల తరఫున తానే ముందుంటానని, వారిని ఎవరూ నిరక్ష ్యం చేయలేరని పొదెం వీరయ్య స్పష్టం చేశారు.






## మండలంలో ఎన్నికైన సర్పంచ్ లు వీరే

బూర్గంపహాడ్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:

మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలలో భాగంగా బూర్గంపహాడ్ మండలంలోని 18 గ్రామ పంచాయితీలకు ఏకగ్రీవం, ఎన్నికైన సర్పంచుల వివరాలు ఇలా ఉన్నాయి. అంజనాపురం గ్రామ పంచాయితీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోత్ నర్సింహా 200 ఓట్ల మెజార్టీతో గెలిచారు. బూర్గంపహాడ్ గ్రామ పంచాయితీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందా నాగరాజు 571 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఇరవెండి గ్రామ పంచాయితీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుడి బాబురావు 272 ఓట్ల మెజార్టీతో గెలిచారు. కోయ్యగూడెం గ్రామ పంచాయితీ సర్పంచ్ గా మిత్రపక్షాలు బలపరిచిన టిడిపి అభ్యర్థిని కుంజా కొండమ్మ 161 ఓట్ల మెజార్టీతో గెలిచారు. మోతేపట్టినగర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పోతునూరి సూరమ్మ 328 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ములసలమడుగు గ్రామ పంచాయితీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పూనం సురేందర్ 32 ఓట్ల మెజార్టీతో గెలిచారు.నాగినేనిప్రోలురెడ్డిపాలెం గ్రామ పంచాయితీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బానోత్ సరోజ 936 ఓట్ల మెజార్టీతో గెలిచారు. సారపాక గ్రామ పంచాయితీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ 2998 ఓట్ల మెజార్టీతో గెలిచారు. సోంపల్లి గ్రామ పంచాయితీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా తాటి లక్ష్మీ ్మ 167 ఓట్ల మెజార్టీతో గెలిచారు. టేకులచెరువు గ్రామ పంచాయితీ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సిపిఎం సర్పంచ్ అభ్యర్థి బోళ్ళ సైదమ్మ 126 ఓట్ల మెజార్టీతో గెలిచారు. తాళ్ళగొమ్మూరు గ్రామ పంచాయితీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుమ్మడి కృష్ణవేణి 157 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఉప్పుసాక గ్రామ పంచాయితీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వర్సా మంగమ్మ 319 ఓట్ల మెజార్టీతో గెలిచారు. వేపులగడ్డ గ్రామ పంచాయితీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బోళ్ళ శిరీష 202 ఓట్ల మెజార్టీతో గెలిచారు. అదే విధంగా మండలంలో ఐదు గ్రామ పంచాయితీలు ఏకగ్రీవం అయ్యాయి. అందులో కృష్ణసాగర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటి వాణి, లక్ష్మీ ్మ పురం గ్రామ పంచాయితీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాదం వెంకటేశ్వరరెడ్డి, మోరంపల్లిబంజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బోర్రా సుభద్ర, నకిరిపేట గ్రామ పంచాయితీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శర్సా నాగమణి, పినపాక పట్టినగర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోత్ పద్మలు ఉన్నారు.

















## పర్ణశాల క్షేత్రాన్ని సందర్శించిన ఫౌండరీకపురం స్వామీజీ

దుమ్ముగూడెం. ప్రభాతవార్త

దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలను శ్రీమద్ అండమాన్ ఫౌండరీకపురం ఆశ్రమం తిరుచ్చి నుండి పరవ కొట్టి చిన్నఅండవన్ స్వామి శుక్రవారం సందర్శించి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు తిరుచ్చి ఆశ్రమం నుండి స్వామీజీ బృందం దేశంలో సుమారు 80 దేవాలయాల సందర్శన యాత్రను చేపట్టారు ఈ క్రమంలో పర్ణశాల సందర్శించారు స్వామి బృందానికి దేవాలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం దేవాలయంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు పర్ణశాల ప్రాసత్యాన్ని సిబ్బంది స్వామి వారికి వివరించారు ఇదిలా ఉండగా శనివారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని స్వామి బృందం దర్శించనున్నారు



# సమస్యాత్మక కేంద్రాల్లో వెబ్కాస్టింగ్...

### రెండవ విడత పంచాయతీ పోలింగ్ కు సర్వం సిద్ధం...
### ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు
### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయిలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విజయ వంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జనరల్ అబ్జర్వర్ సర్వేశ్వర్ రెడ్డి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లావణ్య, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పోలీసు అధికారులు, ఎన్నికల సిబ్బందితో టెలీకాన్ఫరెన్స్ ద్వారా జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి విడత పంచాయతీ ఎన్ని కలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వ హించిన అధికారులు, సిబ్బందిని అభి నందించారు. మొదటి విడత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రెండవ విడతలో ఎటువంటి లోపాలకు తావులేకుండా ఖచ్చితమైన ప్రణాళికతో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి తాగునీరు, భోజనం, విద్యుత్, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు వంటి అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, రిజిస్టర్లు మరియు ఇతర




ఎన్నికల సామగ్రిని నిర్ణీత ప్రకారం పోలింగ్ కేంద్రాలకు సమయానుసారంగా చర్యలు తీసు కోవాలని సూచించారు. సామాగ్రి తరలింపుకు అవసరమైన వాహనాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని, ఏదైనా ఆలస్యం చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో రద్దీ ఏర్పడకుండా తగిన ఏర్పాటు చేయాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ రిజిస్టర్‌ను కచ్చితంగా నిర్వహించాలన్నారు. ప్రతి ఓటరును రిజిస్టర్‌తో సరిపోల్చి ధృవీకరించిన తరువాతే ఓటు వేయడానికి అనుమతించాలని, దొంగ ఓట్లకు ఎట్టి పరిస్థితుల్లో చోటు ఇవ్వ కూడదని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌ను తప్పనిసరిగా అమలు చేసి, వీడియో కెమెరాలు బ్యాలెట్ బాక్సులను నిరంతరం పర్యవేక్షించే విధంగా అమర్చాలని సూచించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను తరలించేందుకు అవసరమైన వాహనాలు ముందుగానే సిద్ధంగా ఉంచి, నిర్ణీత రూట్‌మ్యాప్ ప్రకారం తరలించా లన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు, రెండు వేలకుపైగా ఓటర్లు ఉన్న జగన్నాథపురం, నరసాపురం, పెద్దిరెడ్డిగూడెం, వినాయకపురం, చంద్రుగొండ, చుంచుపల్లి, దమ్మపేట తదితర ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని మోహరించాలని ఆదేశించారు. కౌంటింగ్ హాళ్లలో అవసరమైనన్ని టేబుళ్లు ఏర్పాటు చేసి ప్రక్రియను సజావుగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆదివారం పోలింగ్ రోజున ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఓటింగ్ జరుగనున్నందున, ఓటర్లలో అవగాహన పెంచేందుకు పంచాయతీ వాహనాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున పోలింగ్ అనంతరం ర్యాలీలు, విజయోత్సవాలు నిర్వహించేందుకు అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సిబ్బందికి భోజనం, తాగునీరు, రవాణా వంటి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... రెండవ విడత ఎన్నికలు పూర్తి శాంతి భద్రతల మధ్య జరగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు. పోలీసులు, ఎన్నికల సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలింగ్ ముగిశాక కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# ప్రతిరోజూ మన జీవితంలో కూడా రక్షణ చర్యలను పాటించాలి

### సింగరేణి కార్పొరేట్ మెయిన్ వర్క్ షాప్ లో రక్షణ పక్షోత్సవాలు

**కొత్తగూడెం, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** ఈ నెల 8 నుండి 20 వ తేదీ వరకు సింగరేణి కంపెనీ వ్యాప్తంగా అన్ని ఏరియాల గనులు, వర్క్ షాప్ లలో నిర్వహించే 56వ రక్షణ పక్షోత్సవాలు 2025 లో భాగంగా శుక్రవారము నాడు సింగరేణి కార్పొరేట్ పరిధిలోని మెయిన్ వర్క్ షాప్ నందు 56వ రక్షణ పక్షోత్సవాలు 2025 నిర్వహించారు. రక్షణ పక్షోత్సవాలు సంధర్భముగా కన్వీనర్ జీఎం(ఈ,ఎం) ట్రాన్స్పోర్ట్ ఎం.రామనాధం, తనిఖీ బృందం ని జీఎం(ఈ, ఎం) సెంట్రల్ వర్క్ షాప్ ఎన్.దామోదర రావు ఆహ్వా నించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ వ్యాప్తముగా ప్రతి ఏడాది రక్షణ వారోత్సవాలను జరుపు కుంటున్నామని అదే విధముగా ఈ ఏడాది రక్షణ పక్షోత్సవాలు నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఈ రక్షణ చర్యలలో ప్రతీ ఒక్క ఉద్యోగి పాల్గొనాలని, పాల్గొనటమే కాకుండా పని ప్రదేశాలలో అదే విధముగా ప్రతిరోజూ మన జీవితం లో కూడా రక్షణ చర్యలను పాటించాలని తెలిపారు. పని ప్రదేశాలలో వ్యక్తిగత రక్షణ చర్యలను పాటిస్తూ మన తోటి ఉద్యోగులు కూడా రక్షణ చర్యలను పాటించే లా చూడాలని, ప్రతి ఉద్యోగి ఎస్ఎంపి(సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్), ఎస్ఓపి(సేఫ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) లను పని ప్రదేశాలలో పాటించేలాగా ఉద్యోగులకు అవగాహన కల్పించాలని తద్వారా ముందస్తు చర్యలను తీసుకొని ప్రమాదాలు నివారించటమే కాకుండా ఉద్యోగులు ప్రమాదాల బారిన పడకుండా చేసి ప్రమాద రహిత సంస్థగా చేయవచ్చని తెలిపారు. నా భద్రతే నా కుటుంబ భద్రత అనే ఆలోచనతో పని ప్రదేశాలలోనే కాకుండా నిత్య జీవితం లో కూడా భద్రతా





చర్యలు పాటించాలని, డ్రైవింగ్ చేసే సమయం లో హెల్మెట్ లేదా సీట్ బెల్ట్ లను దరించి ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి మరియు ఉత్పాదకతలను సాదిస్తూ కంపనీ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ పాటుపడాలని కోరారు. అనంతరం మెయిన్ వర్క్ షాప్ ఉద్యోగులు రహదారి భద్రత మరియు పని ప్రదేశాలలో తీసుకొనవలసిన రక్షణ చర్యలపై నాటకాన్ని ప్రదర్శించారు. ప్రతీ ఒక్క ఉద్యోగికి సిపిఆర్ ( కార్డియో పల్మనరీ రేశస్టేటింగ్) పై అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశం తో ఈ భద్రతా పక్షోత్సవాలలో సిపిఆర్ ( కార్డియో పల్మనరీ రేశస్టేటింగ్) ఎలా చేయాలని వివరించారు. అనంతరం రక్షణ తనిఖీ బృందం మెయిన్ వర్క్ షాప్ లోని పని ప్రదేశాలలో తీసుకునే రక్షణ చర్యలు, కార్పొరేట్ పరిధిలోని సబ్ స్టేషన్ మరియు కాలనీలలోని ఎలెక్ట్రిక్ లైటింగ్ లను ప్రత్యక్షముగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం లో జీఎం(ఈ ఎం) ట్రాన్స్పోర్ట్ ఎం.రామనాధం గారు, డిజీఎం(ఈ ఎం) మెయిన్ వర్క్ షాప్ ఎం.రాజశేఖర్, తనిఖీ బృందం ఎస్ఈ(ఈ ఎం) 132 కేవి సబ్ స్టేషన్ కే.వేలాద్రి, ఎస్ఈ(ఈ ఎం) సిహెచ్‌పి ఇల్లందు జి.దామోదర్, పివికే5 ఇంక్లయిన్ మేనేజర్ శ్యామ్ ప్రసాద్, మెడికల్ సూపరింటెండెంట్ పరశురాం, ఫోర్మెన్ కే.సుధాకర్, ఫోర్మెన్ ఆర్ఆర్‌టి జి.నాగ సాయి సందీప్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్‌వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, ఎస్ఈ(ఈ ఎం) ఏవి రావు, డివై.ఎస్ఈ(ఈ ఎం) నరేష్ బాబు, జేటిఓ కే.మదన్ గోపాల్, ఇతర ఇంజనీర్లు, యూనియన్ నాయకులు ,మెయిన్ వర్క్ షాప్ ఉద్యోగులు, డిఎల్ఆర్ కార్మికులు, అప్రెంటిస్ విద్యార్థులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం

### వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్





**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 12:** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మండల పరిధిలోని సూరారం, వెంగన్నపాలెం, గుండెపుడి, అనంతారం, గాంధీనగర్ గ్రామపంచాయతీల్లో శుక్రవారం రాత్రి ఆయన విస్తృతంగా పర్యటించారు. ముందుగా వెంగన్నపాలెం దత్తనగర్ లో కొలువు దీరి ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలో రోడ్ షో నిర్వహించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యంగా పేదల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం, రైతు బంధు, రేషన్ కార్డులు పంపిణీ వంటి పలు కార్యక్రమాలను ఇప్పటికే అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ళ మంజూరు కార్యక్రమం నిరంతరంగా సాగుతుందని అన్నారు. గోదావరి జలాలతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు అవసరమైన అన్ని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. త్వరలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి ఎదళ్ళపల్లి శశికళను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల కార్యదర్శి మంగీలాల్ నాయక్, మండల నాయకులు దుద్దుకూరు మధుసూదన్ రావు, నర్వనేని పుల్లారావు, ధారావత్ రాంబాబు, ఎల్లంకి చిన్న నాగేశ్వరరావు, సాయిల కృష్ణయ్య, రామిశెట్టి నాగేశ్వరరావు, వెంకటనారాయణ, వేల్పుల నరసింహారావు, మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు పలువురు నాయకులతో పాటు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గోడను ఢీ కొట్టిన పంచాయతీ ట్రాక్టర్

**చుంచుపల్లి డిసెంబర్ 12 ప్రభాతవార్త :**

మండలంలోని ఎన్ కె నగర్ పంచాయతీ రోడ్ నెంబర్ 14 లో పారిశుధ్య పనుల కోసం వినియోగించే ట్రాక్టర్ గోడను ఢీ కొట్టిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ మద్యం సేవించి నడపడం కారణంగానే తమ ఇంటి గోడను ఢీకొట్టాడని బాధితులు సాక విజయం లక్ష్మి ఆరోపిస్తున్నారు. తమ ఇంటి గోడను ఢీకొట్టిన డ్రైవర్పై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.





# కొత్తపేటను బంగారు కోటగా తీర్చిదిద్దుతా..

**-ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా**

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆశీస్సులతో అభివృద్ధి**

**-బ్యాట్ గుర్తుకు ఓటేసి భూక్య ప్రవీణ్‌నాయక్‌ను గెలిపించండి**

బయ్యారం, డిసెంబర్12, ప్రభాతవార్త:





స్థానిక ఎన్నికల నేపథ్యంలో మండంలోని కొత్తపేట గ్రామ పంచాయతీ టిడిపి, సిపిఐ, సిపిఎం పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్య ప్రవీణ్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఓటర్లకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన జన సమూహాన్ని చూసి ప్రవీణ్‌నాయక్ విజయం ఖాయమైందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కొత్తపేట గ్రామపంచాయతీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రవీణ్‌నాయక్ వేగం పెంచారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌నాయక్ మాట్లాడుతూ ఇప్పటికే కొత్తపేట గ్రామపంచాయతీని ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో కొత్తపేటను బంగారు కోటగా మారుస్తానని అన్నారు. గ్రామంలో కొమురంభీం కాలనీకి, ఎస్సీ కాలనీకి మంచినీటి సమస్య తీర్చడానికి నూతన పైప్‌లైన్ వేయడం జరిగిందన్నారు. ఊరకుంట చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చి అభివృద్ధి చేస్తున్నామన్నారు. హైవే రోడ్డుపై ఉన్న సంతను ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ఆర్ అండ్ బి రోడ్డు మార్చి ట్రాఫిక్‌కు నివారించడం జరిగిందన్నారు. గ్రామంలోని అన్ని మట్టిరోడ్లను సీసీరోడ్లుగా మారుస్తామన్నారు. కొత్తపేట, గంధంపల్లి ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థుల వసతి కోసం సుమారు రెండు కోట్ల రూపాయలతో బాలుర వసతి గృహాన్ని నిర్మిస్తున్నామని, రూ.5లక్షల ఎంపి నిధులతో ముత్యాలమ్మ గుడికి కమ్యూనిటి హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించామన్నారు. కొత్తపేటలో అంగన్వాడి సబ్ సంటర్, నూతన స్కూల్ నిర్మాణాన్ని ప్రారంభించామన్నారు. నామలపాడు పంచాయతీలో రైతుల కోసం 33/11 కేవి 32 లక్షల వ్యయంతో నూతన విద్యుత్ లైన్ ప్రారంభించినట్లు గ్రామంలో అనారోగ్య కారణాలతో వైద్యం చేయించుకున్న వారికి పేద వారికి ఖర్చుల నిమిత్తం సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సహకారంతో పనుల పురోగతి సాధిస్తున్నామన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నాకు కేటాయించిన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ఓటర్లకు పిలుపునిచ్చారు. కొత్తపేట, గంధంపిల్లి ప్రజల ఆశీర్వాదాలతో ఎమ్మెల్యే కోరం కనకయ్య నాయకత్వంలో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథకంలోకి తీసుకెళ్తానని భూక్య ప్రవీణ్‌నాయక్ హామీ ఇచ్చారు.

## పంచాయతీ ఎన్నికల సందర్భంగా పోలీసుల కవాతు

సీఐ రవికుమార్

బయ్యారం, ప్రభాత వార్త, డిసెంబర్ 12




నిత్యం ప్రజల శాంతి భద్రతలను కాపాడటమే లక్ష్యంగా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోలీస్ అధికారులు 24 గంటలు పనిచేస్తారని సిఐ రవికుమార్ అన్నారు. శుక్రవారం బయ్యారం మండల కేంద్రం, సింగారం గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 14న రెండో విడత పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరపాలని ఏదైనా సమస్య ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి గాంధీ సెంటర్ మీదుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గుండా బస్టాండ్ సెంటర్ వరకు కవాతును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం ఎస్సై తిరుపతి, గార్ల ఎస్సై సాయికుమార్, గార్ల సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేస్తాం.. ఆశీర్వదించండి

-లేడీస్ పర్సు గుర్తుకు ఓటేసి గెలిపించండి

బయ్యారం, డిసెంబర్12, ప్రభాతవార్త:



బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే అభివృద్ధి పనులు చేస్తామని వజ్జ సమత అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో వారు మాట్లాడుతూ బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ, సిపిఎం పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వజ్జ సమత లేడీస్ పర్సు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బయ్యారం ఓటర్లను కోరారు. ప్రచారం చివరి రోజు ముగస్తుండడంతో గ్రామాల్లో రాజకీయ పరిణామాలు ఉత్కంఠం భరితంగా మారుతున్నాయి. బరిలో ఉన్న సర్పంచ్, వార్డు సభ్యులతో కలసి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్, రెండు లక్షల రుణమాఫి, రైతు భరోసా, ఉచిత బస్సు, సన్నబియ్యం, వరికి బోనస్, సిఎం రిలీఫ్‌ఫండ్, ఇందిరమ్మ చీరెలు, డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు వంటి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే గ్రామంలోని ప్రధాన సమస్యలైన సీసీరోడ్డు, పారిశుధ్యం, వీదిలైట్లు, మిషన్ భగీరథ నీరు అన్ని కాలనీలకు సరఫరా అయ్యేవిధంగా చూస్తానని హామి ఇస్తూ తనదైన శైలిలో ప్రచారం నిర్వహించారు. తనకు కేటాయించిన లేడీస్ పర్సు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

## జగ్గుతండ గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

**-అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసిచూపిస్తా**

-సర్పంచ్ అభ్యర్థి మూడ్ అమల

బయ్యారం, డిసెంబర్12, ప్రభాతవార్త:



ప్రజా సేవ చేయాలనే సంకల్పం, అభివృద్ధి చేయాలనే ఆకాంక్ష తప్ప తమకు ఎలాంటి స్వార్థపూరిత లక్ష్యాలు లేవని ఆశీర్వదించి అవకాశమిస్తే జగ్గుతండ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని సిపిఎం, సిపిఐ పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ జగ్గుతండ గ్రామ సర్పంచ్ అభ్యర్థి మూడ్ అమల అన్నారు. బ్యాట్ గుర్తుపై పోటీచేస్తున్న తాను ప్రచారంలో ప్రత్యర్థుల కంటే ముందున్నానని తెలిపారు. గ్రామ సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉందని, గ్రామంలో హైమాస్ లైట్స్, డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని, పారిశుధ్య సమస్యలకు పరిష్కారం చూపి అవసరం ఉన్న చోట సీసీ రోడ్లు వేసి శాశ్వత పరిష్కారం చూపిస్తానన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా గ్రామ అభివృద్ధి కోసం నిజాయితీగా ప్రజాసేవ చేసి గ్రామాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేస్తున్నానని అన్నారు. వృద్ధుల కోసం, యువత కోసం మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ చేస్తానన్నారు. ఆదరించి ఆశీర్వదిస్తే ప్రజలు గుర్తుంచుకునేలా ప్రజాసేవ చేస్తానని, దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించే విధంగా అభివృద్ధి పనులు చేస్తానని మూడు అమల ప్రజలకు హామి ఇచ్చారు. బ్యాట్ గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

ఎస్సై ప్రవీణ్ కుమార్

ప్రభాత వార్త, చిన్న గూడూరు, డిసెంబర్ 12




గ్రామాలలో నిర్వహించే గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని చిన్న గూడూరు ఎస్సై ప్రవీణ్ కుమార్ కోరారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగిం చుకోవాలని గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు పోలీసు శాఖ తరపున అన్ని ఏర్పాటు చేసి భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపాడు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియో గించుకోవాలని ఎవరు కూడా శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ఉండాలని ఎన్నికల నిబంధనలను ఎవరు అయినా ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని, అందుకే ప్రతి ఒక్కరూ ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలియజేశారు.

## దివ్యాంగులకు పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్లో నిలబడకుండా నేరుగా ఓటు వేసేలా ఏర్పాట్లు చేసి ఎన్నికల అధికారులు సహకరించాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు పెద్ద బోయిన శ్రీనివాస్ యాదవ్ కోరారు. అలాగే దివ్యాంగులకు వృద్ధులకు వీల్ చైర్ సౌకర్యం కల్పించి త్వరగా ఓటు హక్కు కల్పించుకునే అవకాశం ఇవ్వాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. దివ్యాంగులందరూ తమ ఓటును తప్పకుండా ఉపయోగించుకోవాలని కోరారు.

# కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించండి

**-గ్రామాభివృద్ధికి పాటుపడదాం**

**-బయ్యారం సర్పంచ్ అభ్యర్థి దనసరి కోటమ్మ**

బయ్యారం, డిసెంబర్12, ప్రభాతవార్త:



బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ బీజేపీ పార్టీ బలపర్చిన స్వతంత్ర్య అభ్యర్థినిగా దనసరి కోటమ్మ బరిలో నిలిచినప్పటి నుండి గ్రామంలో ఎన్నికల వేడి పెరిగింది. గతంలో బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా గ్రామానికి చేసిన సేవలను ప్రజలు గుర్తుచేసుకుంటూ కోటమ్మ ప్రచారానికి విశేష స్పందన లభిస్తుంది. గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేశారు. సర్పంచ్‌గా పనిచేసిన రోజుల్లో అభివృద్ధి పథకాలు సాకారం చేయడంలో కోటమ కీలకపాత్ర పోషించి గ్రామంలో కీలక సమస్యలను పరిష్కరించారు. సీసీరోడ్లు గ్రామవ్యాప్తంగా, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సరఫరా సమస్యల పరిష్కారం చూపారు. రైతుల సమస్యలపై వెంటనే స్పందించి వ్యవసాయానికి నిరంతర సహకారం అందించి నాయకురాలిగా పేరుతెచ్చుకున్నారు. మరల నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే ఐమాక్స్ లైట్లు, గ్రామవ్యాప్తంగా డ్రైనేజి, కుక్కల సమస్యకు పరిష్కారం చూపి మరింత అభివృద్ధి చేపడుతామని హామి ఇచ్చారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

-ఎమ్మెల్యే కోరం కనకయ్య

గార్ల, డిసెంబర్12, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం గార్లలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ గార్ల మేజర్ గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలంటే సిపిఐ, ప్రజాసంఘాలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిని బానోత్ పార్వతిని గెలిపించడం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. గత పదేళ్ల అభివృద్ధికి దూరంగా ఉండగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సిఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. చదువుకొని ప్రజల మధ్యలో ఉంటున్న పార్వతిని కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వార్డు సభ్యులను అధిక స్థానాల్లో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండలపార్టీ అధ్యక్షుడు రామారావు, జిల్లా నాయకులు వెంకట్‌రెడ్డి, నాయకులు బన్సిలాల్, హతిరాంనాయక్, నాగేశ్వరరావు, కృష్ణ, పాషా, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో సర్పంచ్ లుగా గెలిచిన వారు వీరే

బోనకల్, ప్రభాతవార్త





:సీతానగరం సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మ గిరి బిక్షమయ్య 44 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. గోవిందాపురం(ఏ)లో కాంగ్రెస్ అభ్యర్థి ఇస్రం కరుణ 75 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. గార్లపాడులో ఏంటదిసిపిఎం అభ్యర్థి తాతా లక్షీ ్మనారాయణ 98 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. రామాపురంలో కాంగ్రెస్ అభ్యర్థి మంద మంగమ్మ 29 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. లక్షీ ్మపురంలో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి శిలువ 37 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. రాపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి తాళ్లూరి వెంకటరాములు 73 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. నారాయణపురంలో కాంగ్రెస్ అభ్యర్థి కొంగల శ్రీనివాసరావు 129 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. రామన్నపేట లో కాంగ్రెస్ అభ్యర్థి కర్నాటి రామకోటేశ్వరరావు 204 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. తూటికుంట్లలో కాంగ్రెస్ అభ్యర్థి తుళ్లూరు లక్షీ ్మనరసయ్య 650 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. జానకిపురంలో ఇండిపెండెంట్







అభ్యర్థి కర్రకొండ సులోచన 45 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. చిన్న బీరవల్లిలో కాంగ్రెస్ అభ్యర్థిని సండ్ర సరిత 23 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. చిరునోములలో కాంగ్రెస్ అభ్యర్థి అనుమోలు చంద్రకళ 321 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. చొప్పకట్లపాలెంలో బీఆర్ఎస్ అభ్యర్థి కాటేపల్లి అశ్విని 143 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. గోవిందాపురం ఎల్ లో సిపిఎం అభ్యర్థి మంద కరుణ 228 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. ఆళ్లపాడులో బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లబోయిన నాగేశ్వరరావు 48 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. మోటమర్రిలో కాంగ్రెస్ అభ్యర్థి మర్రి

సురేష్ 93 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. బ్రాహ్మణపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి ఈది కనకతార 389 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. పెద్ద బీరవల్లిలో సిపిఎం అభ్యర్థి చింతలచెరువు కోటేశ్వరరావు 367 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. బోనకల్ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా బానోత్ జ్యోతి రావినూతల భూక్య బద్రు నాయక్ నాయక్కాంగ్రెస్ . ముష్టికుంట్ల పిల్లలమర్రి నాగేశ్వరరావు కాంగ్రెస్. ఓట్లతో భారీ మెజారిటీతో విజయం సాధించారు

## విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

బోనకల్, ప్రభాతవార్త

మండలంలో గ్రామపంచాయతీ ఎలక్షన్స్ ప్రశాంతంగా జరగడానికి పోలీసులకు సహకరించిన మండల ప్రజలకు అదేవిధంగా రాజకీయ పక్షాలకు పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున కృతజ్ఞతలు డిసెంబర్ 17 వరకు కూడా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉంది కావున గెలిచిన అభ్యర్థులకు విజయోత్సవ ర్యాలీలు గాని ఏలాంటివి అనుమతించరు ర్యాలీలకు పోలీస్ పర్మిషన్ ఉండదు మేము పోలీసు వాళ్లకు చెప్పామని ఎవరైనా డీజే యజమాను చెప్తే డీజే పెట్టవద్దు అలా డీజే పెడితే సీజ్ చేయబడుతుంది.వినాయక నిమజ్జనం అప్పుడు కూడా డీజే యజమానులను బైండోవర్ చేయడం జరిగింది అవి ఆరు నెలలు వరకు అమలులో ఉంటుంది కాబట్టి బాండోవర్ను కూడా ఎగ్జిక్యూట్ చేయడం జరుగుతుంది కావున గమనించగలరు .ఎలక్షన్లు గెలిచిన అభ్యర్థులు కూడా చట్టానికి సహకరించగలరు. ఎవరైనా అభ్యర్థులు ర్యాలీలు గాని ఊరేగింపులుగాని చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తాము ఎలక్షన్ కమిషన్ కూడా వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు




## రేపటి ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**వల్లభి ఏకగ్రీవం - మిగిలిన 24 పంచాయతీల్లో పోలింగ్**

**హోరాహోరీఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్ - 2 గంటల నుండి లెక్కింపు ప్రారంభం**

ముదిగొండ ప్రభాతవార్త

ముదిగొండ మండలంలో రేపు జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. మండల పరిధిలో మొత్తం 25 పంచాయతీల్లో పోలింగ్ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, వల్లభి మేజర్ పంచాయితీ ఏకగ్రీవం కావడంతో మిగిలిన 24 పంచాయతీలలోనే ఎన్నికలు జరగనున్నాయి.పోలింగ్ ప్రక్రియ రేపు ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుంది. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని అధికారులు తెలిపారు.పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం, అవసరమైన సామగ్రి పంపిణీ, భద్రతా బందోబస్తు వంటి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పోలింగ్ జరగేందుకు ప్రతి కేంద్రంపై ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు.ప్రచారం ముగియడంతో అభ్యర్థులు, పార్టీ నాయకులు ఇప్పుడు ఓటర్ల తీర్పు కోసం ఎదురు చూస్తుండగా.. రేపటి పోలింగ్, లెక్కింపు పై మండలవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

## అర్వపల్లి సర్పంచ్ విద్యాసాగర్‌కు పద్మశాలి సంఘం అభినందనలు

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 12(ప్రభాత వార్త)**

గురువారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో అర్వపల్లి గ్రామ సర్పంచ్‌గా విజయం సాధించిన చిల్లంచర్ల విద్యాసాగర్ పద్మశాలి సంఘం తరఫున ప్రత్యేకంగా సన్మానం చేశారు. గ్రామ అభివృద్ధికి తన కృషి కొనసాగించాలని ఆకాంక్షి స్తూ సంఘ ప్రతినిధులు విద్యాసాగర్‌కు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వనం రమేష్, పొన్న శ్రీను, పొన్న సత్యనారాయణ, ఏల నర్సయ్య, పొన్న నరేష్, పొన్న రాము, పొన్న ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల కోడ్ ను అతిక్రమిస్తే కఠిన చర్యలు

**సీఐ మురళి100 మీటర్ల పరిధిలోనీ షాపుల్లో కుటుంబ సభ్యులు తప్ప ఇతరులకు అనుమతి లేదుసీఐ మురళి ఆదేశాల మేరకు షాపు యజమానులకు నోటీసుల పంపిణీ.**

ముదిగొండ ప్రభాతవార్త



ముదిగొండ మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉండటం వల్ల పోలింగ్ కేంద్రాల పరిధిలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల నుంచి 100 మీటర్ల లోపల ఉన్న ఇండ్లు, షాపుల్లో కుటుంబ సభ్యులు తప్ప ఇతరులు ఎవరూ ఉండకూడదని సీఐ మురళి ఆదేశాలు ఇచ్చారు.ఈ మేరకు మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో పోలీసు సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఇళ్ల యజమానులకు, షాపుల యజమానులకు నోటీసులు అందజేశారు. నియమావళిని ఉల్లంఘించిన పక్షంలో ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు, కేసులు నమోదు చేయాల్సి వస్తుందని పోలీసులు హెచ్చరించారు.ఎన్నికల సమయంలో అనవసర రద్దీ, పార్టీ కార్యకర్తల చేరికలు, గుంపులు చేరడం వంటి ఘటనలను అరికట్టేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు. శాంతియుతంగా, నిష్పక్షపాతంగా పోలింగ్ జరగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సీఐ మురళి తెలిపారు.




## తూటికుంట్ల వార్డులు 10క్రతో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి

**తుళ్లూరి.లక్షీ ్మనరసయ్య**



మండలంలోని మొదటి విడతగా జరిగిన సర్పంచ్ ఎన్నికలలోబోనకల్, ప్రభాతవార్త :మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా తుళ్లూరి లక్షీ ్మనరసయ్య 650 మెజార్టీతో ఘనవిజయాన్ని సాధించారు ఈ విజయంతో పాటు ఈ గ్రామంలో పది వార్డులకు గాను పది వార్డులు వారే కైవసం చేసుకోవడం జరిగింది. పదివార్డుల అభ్యర్థుల వివరాలు కే. ఝూన్సీ ఫస్ట్ వార్డ్, కే.సుందరమ్మ రెండో వార్డ్, టి శ్రీనివాసరావు మూడో వార్డ్, పి. ప్రవీణ్ నాలుగో వార్డ్, కె.చిన్నప్ప ఐదో వార్డ్, డి.సురేందర్ ఆరో వార్డ్ పి.ఆదినారాయణ ఏడో వార్డ్,ఎం. లక్షి ్మ ఎనిమిదో వార్డ్, కె.అచ్చయ్య తొమిదోవ వార్డ్,యు.లక్షి ్మ పదోవ వార్డ్ సభ్యులు గెలుపొందారు. అనంతరం సర్పంచ్ తుళ్లూరి.లక్షీ ్మనరసయ్య మాట్లాడుతూ బోనకల్ మండల చరిత్రలోనే ఏ గ్రామంలో కూడా పదికి పది వార్డులు గెలిచి సర్పంచ్ అభ్యర్థిగా అత్యధిక మెజార్టీ తెచ్చుకున్న అభ్యర్థులు లేరని ఈ గెలుపుకు సహకరించిన ప్రత్యేక ఓటర్ మహాశయులకు వారు కృతజ్ఞతలు చెప్పారు గ్రామంలో ఎటువంటి సమస్య ఉన్న తానే దగ్గర ఉండి చూసుకుంటానని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని వారు తెలియజేశారు వారికి గెలుపుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## పంచాయతీ ఎన్నికల్లో ఆర్ వో ల పాత్ర కీలకం

**పారదర్శక ఎన్నికల నిర్వహణపై సీఐ మురళి కీలక సూచనలుఓట్ల లెక్కింపు నుంచి ఉపసర్పంచ్ ఎన్నిక వరకు తప్పులు లేకుండా చూడాలి**

ముదిగొండ ప్రభాతవార్త



.ముదిగొండ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో సీఐ మురళి ముఖ్య సూచనలు చేశారు. ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల (ఆర్‌వోలను) పాత్ర అత్యంత కీలకం అని ఆయన పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్, ఓట్ల లెక్కింపు, అనంతరం జరిగే ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియలు పూర్తి పారదర్శకతతో, నిబంధనలు పాటిస్తూ, ఎలాంటి వివాదాలకూ తావులేకుండా నిర్వహించాల్సి న బాధ్యత ఆర్‌వోలపై ఉంటుందని సీఐ మురళి తెలిపారు.తమకు కేటాయించిన పంచాయతీల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలని, పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాల వద్ద నుంచి పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది, సామగ్రి తరలింపు సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రశాంతత, భద్రత, నిష్పక్షపాతం !! ఇవే ఎన్నికల ప్రధాన ప్రమాణాలని, వాటిని ఖచ్చితంగా పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆర్‌వోలకు సీఐ మురళి సూచనలు చేశారు.మండలంలో శాంతియుతంగా ఎన్నికలు జరగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య కు మాతృవియోగం



కామేపల్లి, డిసెంబర్ 12 (ప్రభాతవార్త):



కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ బీసీ సెల్ మం డల అధ్యక్షులు చల్ల మల్లయ్య మాతృ మూర్తి చల్లా పుల్లమ్మ (75) మృతి చెందా రు.అనారోగ్య కారణాలతో పుల్లమ్మ మృతి చెందిన సమాచారం తెలుసుకున్న తెలం గాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,కొండాయి గూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు,జిల్లా కాంగ్రెస్ నాయకు లు మద్దినేని రమేష్ బాబు,షేక్ ఫత్తే మహమ్మద్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు గింజల నరసింహారెడ్డి,కొమ్మినేపల్లి సర్పంచ్ అభ్యర్థి ధరావత్ అనురాధ, బానోత్ నరసింహా నాయక్ పుల్లమ్మ మృతదేహంపై శుక్రవారం పూలమాలవేసి నివాళులర్పించారు.పుల్లమ్మ మృతి తీరని లోటు అని పేర్కొన్నారు.చల్ల మల్లయ్య కుటుంబ సభ్యులు పరామర్శించి మనో ధైర్యం కల్పించారు.అధైర్య పడవద్దని అండ గా ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు జక్కం పూడి వెంకటేశ్వర్లు,దొడ్ల వేణు,తోటకూరి భద్రయ్య,కొమ్మినేని శ్రీనివాసరావు,జన్నార పు లింగయ్య,దిండిగల శబరినాథ్, నాగండ్ల జగ్గయ్య,గ్రామస్తులు,రాజకీయ పక్షాల నాయకులు పాల్గొని పుల్లమ్మ మృతదేహానికి నివాళులర్పించారు. పుల్లమ్మ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## ఎన్నికలు శాంతియుతంగా సాగేందుకు ప్లాగ్‌మార్చ్

### - సీఐ సత్యనారాయణరెడ్డి

జనగామ టౌన్, డిసెంబరు 12 (ప్రభాతవార్త :

ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా, భద్రతతో సాగేందుకు ప్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు జనగామ సీఐ సత్యనారాయణరెడ్డి తెలిపారు. జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏఎస్పీ పండరిచేతన్ నితిన్ ఆదేశాల మేరకు సీఐ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్ఐలు భరత్, చెన్నకేశవులు తోపాటు ఇతర పోలీస్ సిబ్బందితో కలిసి గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మండలంలోని వడ్లకొండ, గానుగుపహాడ్, ఎర్రగొల్లపహాడ్ గ్రామాలలో ప్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈసందర్భంగా సీఐ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా, భద్రతతో సాగేందుకు ఈ ప్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు, మార్చ సమయంలో గ్రామస్తులకు మోడల్‌కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి అవగాహన కల్పించి ఎన్నికల కాలంలో శాంతిభద్రతలను కాపాడుకునే అవసరాన్ని వివరించామన్నారు. అలాగే కోడ్ ఉల్లంఘనలు, అక్రమ కార్యకలాపాలు, ఎన్నికల సమయంలో గందరగోళం సృష్టించే చర్యలపై చట్టపరమైన పరిణామాల గురించి కూడా తెలియచేశామన్నారు. అధికారులు గ్రామాల్లోని సున్నిత ప్రాంతాలను పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడి ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమం గ్రామస్తుల్లో నమ్మకాన్నిపెంచి రాబోయే ఎన్నికలకు సంబంధించి భద్రత ఏర్పాట్లు బలంగా ఉన్నాయని వారికి ధైర్యం కల్పించామని తెలిపారు.

## కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

నర్మెట, డిసెంబరు 12 (ప్రభాతవార్త :

కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్నిరంగాలలో ముందుకు తీసుకెళుతున్నారని డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. నర్మెట మండలకేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీధర్ గౌడ్ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి దోహదపడాలని తెలిపారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి, మండలశాఖ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, ప్రజ్ఞాపురం శ్రీధర్, శివరాత్రి మహేష్, పోగుల బుచ్చిరెడ్డి, కళ్యాణ మురళి తదితరులు పాల్గొన్నారు.

## నన్ను గెలిపించండి...తోడుగా ఉంటా.. పంచాయతీని మరింత అభివృద్ధి చేశా

### చివరి రోజు హోరాహోరీగా ప్రచారం

### బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని బానోత్ కేస్లీ అభ్యర్థన



రుద్రంపూర్, డిసెంబర్ 12 (ప్రభాతవార్త):

తాను సర్పంచ్ గా ఉన్న సమయంలో ఉమ్మడి రుద్రంపూర్ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపించాలని తాను చేసిన



అభివృద్ధి ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో తన గెలుపు నాకు పునాది అని రుద్రంపూర్ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోత్ కేసిలి స్పష్టం చేశారు. శుక్రవారం చివరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా పంచాయతీలో జోరుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేస్లీ ని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. నేను మీ బిడ్డను ఆశీర్వదించండి... అభివృద్ధి పథంలో పంచాయతీని నడిపిస్తా మీకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి మీ ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. బాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల కోసం పోరాటం చేసే తనకు మీ ఓటు ఎంతో అమూల్యమైనదని మీ ఓటు ద్వారా ఆశీర్వదించి అత్యధిక మెజార్టీని అందించాలని కోరారు. రోడ్లు, డ్రైనేజీల సమస్యలను పరిష్కరించి, వీధిలైట్లను ఏర్పాటు చేస్తామని, రాష్ట్రంలో మన ప్రభుత్వమే ఉందని మన పంచాయతీ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో మాట్లాడి మరింత నిధులను తీసుకొచ్చి అభివృద్ధి చేసి చూపిస్తానంటూ హామీ ఇచ్చారు. చివరి రోజు పంచాయతీలోని అన్ని వార్డు లో పాదయాత్రలు చేస్తూ ఓటర్లను కలిసి తన గుర్తును చూపిస్తూ ప్రచారం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో వీరబా బు, నిమ్మల రాజు, నిమ్మల సాగర్, పరమేష్, ఎర్ర రవి, బాచిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొడుకు చేతిలో తండ్రి హతం

గూడూరు, డిసెంబర్ 12, (ప్రభాతవార్త

రోకలి బండతో కొడుకు దాడి చేయగా తండ్రి మృతి చెందిన సంఘటన మండలంలోని దామరవంచ శివారు హట్యా తండాలో జరిగింది. గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపిన ప్రకారం వివరాల హట్యా తండా కు చెందిన దారావత్ నందిరాం (45) కుటుంబం ఉపాధి నిమిత్తం హైదరాబాదులో ఉంటున్నారు. ఈనెల 11న పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా తండాకు చేరుకున్నారు. కాగా అదే రోజు రాత్రి మద్యం మత్తులో ఉన్న నందిరాం అతని భార్య, కుమారుడితో గొడవపడ్డాడు. వారిపై రోకలిబండతో దాడికి ఉపక్రమించగా అడ్డుకున్న కొడుకు కృష్ణ అదే రోకలిబండతో తండ్రిపై దాడి చేశాడని ఎస్ఐ తెలిపారు. ఈ దాడితో స్పృహ కోల్పోయిన నందిరాంను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తల్లి సోమ్లి ఫిర్యాదు మేరకు కొడుకు కృష్ణ పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపారు.

## నల్ల బెల్లం,పట్టిక పట్టివేత

నెల్లికుదురు, డిసెంబర్ 12, (ప్రభాతవార్త

సారాయి తయారు చేయడానికి ఉపయోగించే 10 క్వింటాళ్ల బెల్లం, 50 కిలోల పిల్లల పటికను పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై సీతా రమేష్ బాబు తెలిపారు. బీదర్ నుండి మహబూబాబాద్ నకు బొలెరో పికప్ వాహనంలో నల్లబెల్లము పట్టిక మరియు నాటు సారా వస్తున్నది అని ఒక నమ్మదగిన సమాచారం మేరకు పట్టుకొని చెక్ చేయగా అందులో 20 బస్తాల నల్ల బెల్లం ( 10 క్వింటాల నల్ల బెల్లం) ఒక బస్తా పట్టిక(50 కిలోల పట్టిక ),10 లీటర్ల నాటు సారా కలదు బొలెరో పికప్ వాహనం డ్రైవర్ను పట్టుకొని వివరాలు తెలుసుకోనగా ఎట్టబోయిన మహేష్ , భువనగిరి డిస్ట్రిక్ అని టిక్యా తండా తొర్రూర్ నకు చెందిన 2.జాటోత్ నవీన్, 3.సురేష్‌లను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసినారు

## బలరాం గెలుపును ఎవరూ ఆపలేరు...

### ఇంతటి ప్రచారంలో దూసుకుపోతున్న నందా తండా సర్పంచ్ అభ్యర్థి

### కత్తెర గుర్తుపై ఓటు వేయాలని విస్తృత ప్రచారం పంచాయతీలో బైక్ ర్యాలీ



చుంచుపల్లి, డిసెంబర్ 12 (ప్రభాతవార్త):

అరచేతులను అడ్డుపెట్టి సూర్యుడిని ఏ విధంగా ఆపలేమో అదేవిధంగా నందా తండా పంచాయతీ టిఆర్ఎస్ బలపరుస్తున్న అభ్యర్థి మాలోత్ బలరాం గెలుపును కూడా ఆపలేరు అంటూ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. రెండో విడత ఎన్నికల్లో భాగంగా చుంచుపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది చివరి రోజు ప్రచారం కావడంతో బలరాం విజయాన్ని కాంక్షిస్తూ యువకులు టిఆర్ఎస్ నాయకులు నంద తండ పంచాయతీలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో బలరాములు గెలిపించాలని పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలంటే కేవలం బలరాం తోనే సాధ్యమని నినాదాలు చేశారు పంచాయతీ ప్రజలంతా బలరాంకే మద్దతు తెలుపుతున్నట్లు తెలుస్తోంది గ్రామ ప్రజలు నా కుటుంబ సభ్యులు వాళ్ళ అభివృద్ధి నా బాధ్యత అభివృద్ధి ఒకటే కాదు వ్యక్తిగతంగా కూడా సుదీర్ఘకాలంగా ఊరి ప్రజలకు ఉపయోగపడుతున్న ఆశీర్వదిస్తారని అభిప్రాయంతో పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేశా అంటూ ప్రతి ఒక్కరిని కలిసి ఓట్లు అభ్యర్థించారు కష్టపడే గుణమున్న తనకు పంచాయతీ సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే పంచాయతీలో నెలకొన్న డ్రైనేజీ వీధిలైట్లు సమస్యతో పాటు రోడ్లు లేని వార్డులో సిసి రోడ్లు నిర్మిస్తానని గ్రామాలుని వార్డులో సోలార్ లైట్ వేయిస్తానని మహిళల కోసం ప్రతి శిక్షణ కేంద్రం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తన శక్తివంచ లేకుండా కృషి చేస్తానని అన్నారు అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మైనట్లు మంజూరు చేయిస్తానని అన్నారు చివరి రోజు ఎన్నికల ప్రచారం పంచాయతీలో జోరుగా సాగింది.

## పట్టభద్రురాలికే పట్టం... కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

### చివరి రోజు గౌతమ్ పూర్ లో జోరుగా ప్రచారం

### అనూష గెలుపు కోసం ప్రచారంలో డిసిసి అధ్యక్షురాలు

రుద్రంపూర్, డిసెంబర్ 12 (ప్రభాతవార్త):



ఉన్నత విద్యను అభ్యసించి పంచాయతీ ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించాలని ఉద్దేశంతో సర్పంచ్ ఎన్నికల బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గౌతంపూర్ పంచాయతీ అభ్యర్థి బానోత్ అనూష ను అఖండ మెజారిటీతో గెలిపించేందుకు పంచాయతీ ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. పంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు ముగియడంతో చివరి రోజు పంచాయతీలో హోరాహోరీగా ఎన్నికల ప్రచారం జరిగింది. అనూష ను గెలిపించాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ, ఐ ఎన్ టి యు సి ఏరియా ఉపాధ్యక్షుడు ఎం.డి రజాక్ లు పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అనూషను గెలిపిస్తే నిరుపేదలకు ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణంతో



పాటు రోడ్లు డ్రైనేజీల సమస్యలను పరిష్కరిస్తామని పంచాయతీని సమగ్ర అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు తొలి విడతలో జరిగిన పంచాయతీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నాయని రెండో విడతలో జరిగే పంచాయతీలను కూడా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని అన్నారు. ఒకసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఇది అని నిరూపిస్తామని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు రవీందర్, గోపు కుమారస్వామి, వెంకటరమణ, అబ్బులు, సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, కొలిపాక సత్యనారాయణ పాల్గొన్నారు.

# ప్రధాన శ్రీ అనఘాష్టమి వ్రత మహోత్సవము

**ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 12 ప్రభాతవార్త :**

పరమపూజ్య అవధూత దత్త పీఠాదిపతి శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామిక మరియు ఉత్తర పీఠాధిపతి శ్రీశ్రీ దత్త విజయానందతీర్థ స్వామిజీ వారి ఆశీస్సులతో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మండపం , బస్ డిపో వెను శుక్రవారం ప్రధాన అనఘాష్టమి వ్రతము మరియు లలితా సహస్ర నామ పారాయణము జరిగింది . పూజ అనంతరం అన్నప్రసాదం జరిగింది . సుమారుగా 800 మంది మహిళా భక్తులు పాల్గొన్నారు . ది 16122025 న శ్రీశ్రీ దత్త విజయానందతీర్థ



స్వామిజీ వారు బల్లేపల్లి విజయనగర్ కాలనీ వెనుక నూతనముగా కేటాయించిన ఆశ్రమ స్థలమునకు విచ్చేయుదురు అని అన్నారు . ఈ కార్యక్రమంలో కోనా గోవిందరావు , వోజినేపల్లి



నరసింహారావు , బిజ్జాల ఈశ్వరరావు , సిహెచ్ స్రవంతి , పెరుగు వెంకటరమణ , యాదల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.




# ఖమ్మం వీధి వ్యాపార డ్రా వాయిదా

**ఉద్రిక్తత భయంతో నిర్ణయం.**

**19వ తేదీన కట్టుదిట్టమైన భద్రత మధ్య డ్రా**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త డిసెంబర్ 12:**

ఖమ్మం పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపార ప్రాంగణంలో స్టాల్స్ కోసం నిర్వహించాల్సిన డ్రా కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు వాయిదా వేయించారు. డిపాజిట్ చెల్లించిన అభ్యర్థుల కోసం 12122025 ఉదయం 11 గంటలకు భక్త రామదాసు కళాక్షేత్రం , లెనిన్ నగర్‌లో జరగాల్సిన డ్రా అనివార్య కారణాల వల్ల నిలిపివేశారు. మార్కెట్ ప్రాంతంలో వ్యాపారులు రెండు వర్గాలుగా విడిపోయి, డ్రా నిర్వహణకు అంతరాయం కలగొచ్చని విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం అందడంతో మున్సిపాలిటీ అప్రమత్తమైంది. ఈ సమయంలో పంచాయతీ ఎన్నికల డ్యూటీ కారణంగా పోలీస్ శాఖ పూర్తిగా బిజీగా ఉండటంతో, భద్రతా బందోబస్తు అందుబాటులో లేదని అధికారిక సమాచారం వచ్చింది. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, శాంతి భద్రత పరిరక్షణ కోసం డ్రా కార్యక్రమం 19122025కి వాయిదా వేయబడింది. ఇకముందు ప్రకటించిన అన్ని నిబంధనలు యథాతథంగా అమల్లో ఉండనున్నాయి. అంతేకాకుండా కొంతమంది వ్యక్తులు స్వప్రయోజనాల కోసం వీధి వ్యాపారులను రెచ్చగొట్టి, డ్రా కార్యక్రమాన్ని భంగపర్చేందుకు ప్రయత్నించినట్లు లభించిన ఆధారాలపై, సంబంధితులపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. వారి మీద క్రిమినల్ కేసులు నమోదు చేయడానికి చర్యలు ప్రారంభించారు. కమిషనర్ హెచ్చరిస్తూ ఇలాంటి చర్యలను భవిష్యత్తులో ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. 19వ తేదీన అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో డ్రా కార్యక్రమం నిర్వహించనున్నారు.




# 14 న స్వరసుధ "పసందైన రోజు"

**ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 12 ప్రభాతవార్త:**

మధుర గాయకుడు ఘంటసాల 103వ జయంతిని పురస్కరించుకొని స్వరసుధ మ్యూజిక్ యూనిట్ ఆధ్వర్యంలో ఈ నెల 14న ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఖిపసందైన రోజుఖిశీర్షికన సినీ గానార్చన జరుగుతుందని సంస్థ అధ్యక్షుడు కొమర్రాజు మాధవరావు తెలిపారు. శుక్రవారం ఈ మేరకు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్,వరంగల్,ఖమ్మానికి చెందిన ప్రసిద్ధ గాయనీ గాయకులు తమ గళాలతో సంగీత ప్రియులను అలరించనున్నారని,హైదరాబాద్ కు చెందిన ప్రముఖ సంగీత దర్శకులు సూర్యతేజ,స్వరసుధ సంయుక్తంగా లైవ్ అర్కెస్ట్రా అందించనున్నట్లు వివరించారు.చిన్నారుల నృత్య ప్రదర్శనతో పాటు ప్రత్యేకమైన రాగమాలిక కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణలని,ఈ కార్యక్రమానికి పాటల ప్రేమికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంస్థ ఉపాధ్యక్షుడు వీవీ రెడ్డి,కోశాధికారి వినయ్ కుమార్,ప్రోగ్రాం ఆర్గనైజర్ పిన్నెల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు పునాది



**ఖమ్మం వనసమారాధనలో కీలక సందేశం.**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త డిసెంబర్ 12:**

ఖమ్మం జిల్లా ।విగిగేది-లీనిశలీతి రిసోర్స్ పర్సన్స్ ఆధ్వర్యంలో జరిగిన వనసమారాధన కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ మరియు పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి, ।విగిగేది జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు పాల్గొన్నారు. ।విగిగేది నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఫజల్ సంగయ్య, రఫీ తదితరులు హాజరై కార్యక్రమాన్ని మరింత విశిష్టం చేశారు.కార్యక్రమంలో మాట్లాడిన కమర్తపు మురళి ళిశిలు చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ, మహిళా సాధికారత వేగవంతం కావడానికి లీనిశలీతి రిసోర్స్ పర్సన్స్



చేస్తున్న కృషి అమూల్యమని అన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా, మహిళల ఆర్థిక స్థితిని బలోపేతం చేసే దిశలో ళిశిలు భారం మోస్తున్నారని, పట్టణ పేదల అభివృద్ధికి ళిశిలు వంతెనలుగా నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ళిశిలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలు న్యాయమైనవేనని, వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ముందుండి పోరాటం చేస్తానని మురళి హామీ ఇచ్చారు. మహిళలు బలపడితే సమాజం బలపడుతుందని, అందుకే వారి కోసం పనిచేస్తున్న ళిశిలు మరింత గౌరవానికి అర్హులని అన్నారు.కార్యక్రమంలో కొత్త సీతారాములు కూడా ళిశిల సమస్యలను గుర్తించి, ।విగిగేది వారి తరఫున ఎప్పుడూ నిలబడ్డట్టు తెలిపారు. ।విగిగేది నగర అధ్యక్షుడు నరాల నరేష్ మోహన్ నాయుడు ళిశిల హక్కుల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ వనసమారాధన కార్యక్రమంలో సుజాత, ఆనంద్ పాల్గొన్నారు. అనంతరం వనములు నాటుతూ పర్యావరణ పరిరక్షణపై సందేశం అందించారు.

# ప్లాస్టిక్ రహిత ఖమ్మం వైపు అడుగులు

**- గాంధీ చౌక్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం.**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త డిసెంబర్ 12:**

ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ రోజు గాంధీ చౌక్ ప్రాంతంలో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్లాస్టిక్ కవర్ల వాడకం వల్ల పర్యావరణంపై పడుతున్న ప్రతికూల ప్రభావాలు, కాలుష్యం, ఆరోగ్య సమస్యలపై ప్రజలకు వివరించారు. షాపుదారులు ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా మానుకుని, పర్యావరణానికి అనుకూలమైన బయోడిగ్రేడబుల్ కవర్లను ఉపయోగించాలని సూచనలు అందించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి షాపుకు మున్సిపల్ కార్పొరేషన్ తరఫున 1 కిలోగ్రామ్ బయోడిగ్రేడబుల్ కవర్లను ఉచితంగా పంపిణీ చేశారు. అధికారులు, సిబ్బంది షాపులను వ్యక్తిగతంగా సందర్శిస్తూ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలపై అవగాహన కల్పించారు.

# అభ్యర్థులకు ఎన్నికల ఖర్చులపై అవగాహన

**గరిడేపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ ఎన్నికల ఖర్చులకు సంబంధించిన నియమ నిబంధనలను తప్పనిసరిగా తెలుసుకోవాలని ఆర్డీవో శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం గరిడేపల్లి మండలంలోని ఎంబీఆర్ ఫంక్షన్ హాల్‌లో అభ్యర్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల విధానం, ఖర్చుల పరిమితులు, ఎన్నికల నియమావళి తదితర అంశాలను వివరించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం 5,000 కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు గరిష్ఠంగా 1.50 లక్షలు, వార్డు సభ్యులు 30 వేల రూపాయలలోపు మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల ఖర్చులకు సంబంధించి ఏర్పాటైన ప్రత్యేక బ్యాంక్ ఖాతా ద్వారా మాత్రమే అన్ని



లావాదేవీలు జరగాలని సూచించారు. గెలిచినా, ఓడిపోయినా ప్రతి అభ్యర్థి ఫలితాలు వెలువడిన తేదీ నుంచి 45 రోజుల్లో పూర్తి ఖర్చుల వివరాలు సమర్పించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. దీంతోపాటు ఏజెంట్ల నియామకం, ప్రచార నియమాలు, ఓట్ల లెక్కింపు, ఎన్నికల వ్యయం వంటి అంశాలను వివరిస్తూ ప్రచార వాహనాలు, లౌడ్‌స్పీకర్లకు అను మతి తప్పనిసరి అని, ఇందుకు తహసీల్దార్‌ను సంప్రదించాలని సూచించారు. అనుమతి లేకుండా ప్రచారం చేస్తే కేసులు నమోదు చేయాల్సి ఉం టుం దని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడం, బెదిరించడం వంటి చర్యలు తీవ్రమైన కేసులుగా పరిగణించబడ తాయని, ఇటువంటి కేసులు సులభంగా పరిష్కారం కావని స్పష్టం చేశారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ప్రచారం నిర్వహించాలి. పోలింగ్ కేంద్రాల్లో సెల్‌ఫోన్లు అనుమతి లేదని తెలిపారు. ఎన్నికల అనంతరం తక్షణమే విజయోత్సవాలు నిర్వహించ కూడదని, డిసెంబర్ 18 తర్వాత మాత్రమే వాటికి అనుమతి ఉంటుందని తెలిపారు.

# మెగా హెల్త్ క్యాంప్

**ఖమ్మం అర్బన్, డిసెంబర్ 12 ( ప్రభాత వార్త)**



ఖమ్మం గాంధీ చౌక్ 36 డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. శుక్రవారం రాఘవ సినిమా హాల్ రోడ్డు నందుగల శివాలయం పక్కన సాయిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ జంగాల సునీల్ ఉచిత మెగా క్యాంపు నిర్వహించబడినది.ఈ క్యాంపుకు అత్యధిక సంఖ్యలో వచ్చి షుగర్ టెస్ట్ మరియు అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించుకొని ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది మరియు ప్రతి ఒక్కరికి బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీ పిల్లుట్ల కృష్ణ, పట్టణ నాయకులు మామిడాల వెంకటేశ్వర్లు, మధు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# అదనపు చార్జీలు లేకుండా మెరుగైన వైద్య సేవలు అందజేయాలి

### మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి

మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 12:




సింగరేణి కార్మిక వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ హాస్పిటల్ లో అదనపు చార్జీలు లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా టి బి జి కె ఎస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరుల తో మాట్లాడారు. సింగరేణి రిఫరల్ కార్పొరేట్ హాస్పిటల్స్ అదనపు చార్జీల పేరిట కార్మికుల కష్టార్జితాన్ని నిలువుల దోచుకుంటున్నాయని అన్నారు. కార్మిక వారి కుటుంబ సభ్యులతో పాటు కార్మిక తల్లిదండ్రులకు కూడా. మెరుగైన కార్పొరేట్ వైద్య సేవలు అందించేందుకు సింగరేణి యాజమాన్యం తో. టి బి జి కె యస్ గుర్తింపు కార్మిక సంఘం గా ఒప్పందం చేసుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు ..ఆ ఒప్పందం ఆధారంగానే నేడు కార్మికులు వారి కుటుంబ సభ్యులతో పాటు కార్మిక తల్లిదండ్రులు కూడా కార్పొరేట్ హాస్పిటల్ లో వైద్య సేవలు అందుతున్నాయని ఆయన తెలిపారు.. ఇదే అదునుగా చూసుకొని కొన్ని కార్పొరేట్ హాస్పిటల్ లు ప్రత్యేక అదనపు చార్జీల అంటూ కార్మికులపై అదనపు భారం మోపి వారి నడ్డి విరుస్తున్నాయని అన్నారు. రిఫరల్ లో నిమ్స్ టారిఫ్ ప్రకారం బిల్లు చెల్లింపు విధానమే ఉన్నప్పటికీ హాస్పిటల్ లో కార్మిక వారి కుటుంబ సభ్యులు ఎలాంటి అదనపు సౌకర్యాలకు నోచుకోకుండానే హాస్పిటల్ యాజమాన్యాలు ఇచ్చే నివేదిక పత్రాల ఆధారంగా అదనపు చార్జీలు అంటూ కార్మికుల జీతం నుంచి యాజమాన్యం కోత విధిస్తుండడం తీవ్రమైన అన్యాయమని అన్నారు. వైద్య సేవలు పొందే కార్మిక వారి కుటుంబాలకు ఇచ్చే గదులలో వ్యత్యాసాలు , స్పెషలైజ్డ్ చికిత్సలు, అత్యవసర సేవలు ఏవైనా హాస్పిటల్ యాజమాన్యాలు అందించి ఉంటే చికిత్స పొందే కార్మికుడికి కానీ వారికి సంబంధించిన బాధ్యుడికి కానీ తెలియపరచి వారి నుంచి అంగీకారం పొంది వారి అనుమతి మేరకే స్పెషలిస్ట్ జేషన్ వైద్య సేవలు అందించాలి కానీ ఎలాంటి సమాచారాలు ఇవ్వకుండా ఎవ్వరికీ తెలుపకుండా ప్రత్యేక వైద్య సేవలు అందించామని అందుకు అదనపు ఖర్చులు అంటూ కార్మికుడు హాస్పిటల్ నుంచి డిచార్జి అయ్యాక ఐదు, ఆరు నెలల తర్వాత రికవరి రూపంలో తెలియ పరుస్తున్నారని దీనివల్ల కార్మిక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నార న్నారు. ఈ విధానంలో యాజమాన్యం మార్పులు చేపట్టి కార్మికులకు అండగా నిలవాలని కార్పొరేట్ హాస్పిటల్ ల దోపిడికి అడ్డుకట్ట వేయడానికి ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించాలని అదనపు చార్జీలు కూడా యాజమాన్యమే చెల్లించే విధంగా చొరవ చూపాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు సుద్దాల సంపత్, కమటం పరమేష్, పి కె నాగరాజు, ముకేష్ కుమార్, జంగం రాజ్ కుమార్, చిరుత వెంకటేశ్వర్లు, గుగులోత్ రమేష్ నాయక్, పద్దం శ్రీనివాస్, దిశెట్టి రమేష్, మురళీ, మస్తాన్, సర్వే నరేష్, ఇమ్రాన్ ధారావత్ కృష్ణ కటారి ప్రసాద్ వినయ్ కుమార్ సురేష్, కళ్యాణ్ నరేందర్ పాల్గొన్నారు




## బొల్లోజు అయోధ్యకు ఘన నివాళులు

మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 12:



సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దివంగత నేత బొల్లోజు అయోధ్యకు శుక్రవారం గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్ లు, వార్డు సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. మండలంలోని సాంబాయి గూడెం సర్పంచ్ చీడెం ఉషారాణి, ఉపసర్పంచ్ పులిగిల్ల రమేష్, వార్డు మెంబర్లు, సమితి సింగారం గెలిచినటువంటి వార్డు మెంబర్లు వజ్జా వెంకటేశ్వర్లు, వేర్పుల నరేష్ తో పాటు సిపిఐ జిల్లా, మండల నాయకులు స్థానిక సిపిఐ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు సోందే కుటుంబరావు, సిపిఐ సీనియర్ నాయకులు మంగి వీరయ్య, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష లు రాయల భిక్షం, కార్యదర్శి గద్దం వెంకటేశ్వర్లు, పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్, విఠల్, ఆంజనేయులు,గారబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ చెప్పేదొకటి చేసేదొకటి

### మణుగూరు మండలం, పట్టణ సీపీఐ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 12:




కాంగ్రెస్ పార్టీ చెప్పేదొకటి చేసేదొకటి ఉంటుందని సీపీఐ మణుగూరు మండల, పట్టణ నాయకులు అన్నారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. పొత్తు ధర్మం పేరుతో సిపిఐ పార్టీని కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. కన్నతల్లి లాంటి కమ్యూనిస్టు పార్టీని కనుమరుగు చేయాలని కాంగ్రెస్ పార్టీ కొందరు నాయకులు కుట్రలు చేస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని అడుగడుగునా ఎండగడతామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ తో పొత్తు కుదించుకున్న కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. మీ పార్టీ ఎంత మీ లెక్కెంత అంటూ అవమానకర మాటలతో ఇబ్బందులకు గురి చేసారని అయినప్పటికీ కమ్యూనిస్టు పార్టీ ఇచ్చినటువంటి మాట ప్రకారం పొత్తు ధర్మం పాటించిందని, కాంగ్రెస్ పార్టీ దాన్ని విస్మరించి సిపిఐ పార్టీ ని దెబ్బ తీయాలని చూసిందన్నారు. దీనిని కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సమితి సింగారం ఇన్చార్జ్ జంగం మోహన్ రావు, మణుగూరు మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, సీపీఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, జిల్లా గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సోందే కుటుంబరావు, రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్య, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు రాయల భిక్షం, మండల కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు, పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్, మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్, వజ్జా వెంకటేశ్వర్లు, ఆదెర్ల రాములు పాల్గొన్నారు.

## అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యం

### చీఫ్ ఇంజనీర్ రాజీవ్ చోహాన్

మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 12:



విద్యుత్ వినియోగదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని ఆ శాఖ చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్ అన్నారు.విద్యుత్ సరఫరా లో అంతరాయం జరిగినప్పుడు నిరాటంకంగా సరఫరా అందించడం కోసం మణుగూరు మండలం రామానుజరం నుంచి ఎడాళ్ళ బయ్యారం విద్యుత్ సబ్ స్టేషన్ వరకు నూతనంగా నిర్మించిన 33/11 కే వి లైన్ ను శుక్రవారం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అత్యవసర సమయంలో వినియోగదారుల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడినట్లయితే వెంటనే విద్యుత్ సరఫరా లో అంతరాయం జరగకుండా తీసుకునే చర్యల్లో భాగంగా ప్రత్యన్మయ రూపంలో నూతనంగా ఏర్పాటు చేసిన లైన్ తో విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించే నేపద్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు.నూతన లైన్ ఏర్పాటు చేయడం వలన రెండు మండలాలకు ప్రత్యామ్నాయ 33 కేవీ విద్యుత్ సరఫరా అందుబాటులోకి వచ్చి, విద్యుత్ అంతరాయ సమయన్ని సైతం గణనీయంగా తగ్గించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్ ఈ మహేందర్,డి ఈ భద్రాచలం జీవన్ కుమార్ డి ఈ మార్ట్ వెంకటేశ్వర్లు ఏ డి ఈ మణుగూరు ఉమా మహేశ్వర్ రావు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికార పార్టీ దే పై చేయి

అశ్వాపురం, ప్రభాత వార్త డిసెంబర్12:

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మండల వ్యాప్తంగా ఉన్న 24 గ్రామ పంచాయతీ లలో 11 వ తారీఖున జరిగిన ఎన్నికలలో రాష్ట్రంలో ఉన్నటువంటి అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులు మెజార్టీ సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకున్నారు.మండల వ్యాప్తంగా 24 గ్రామ పంచాయతీ లు ఉండగా చంద్రల బోడు గ్రామ పంచాయతీ ఏకగ్రీవం కాగా ,దానితో కలిపి 15 గ్రామ పంచాయతీలు అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలవగా ప్రధాన ప్రతిపక్ష పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థులు 9 మంది గెలిచారు.వామపక్ష పార్టీలైన సిపిఐ,సిపిఎం పార్టీలు బలపరిచిన అభ్యర్థులు అక్కడక్కడా కొన్ని వార్డులను గెలవటం జరిగింది.ముఖ్యంగా మైదాన ప్రాంతాల్లో ఉన్న అయిదు గ్రామ పంచాయతీ లలో పోటాపోటీగా జరిగిన ఎన్నికలలో రామచంద్రాపురం,మల్లెల మడుగు గ్రామ పంచాయతీ లు కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులు గెలవగా,మొండికుంట,నెల్లిపాక,ఆనందాపురం గ్రామ పంచాయతీ లు




ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థులు గెలిచారు.మేజర్ గ్రామపంచాయతీ అశ్వాపురం అధికార పార్టీ,తెలుగుదేశం పార్టీ మధ్య పొత్తుతో వారు బలపరచిన అభ్యర్థులు ఎన్నికై సర్పంచ్,ఉపసర్పంచ్ స్థానాలను కైవసం చేసుకున్నారు.మొత్తంగా అధికార,ప్రతిపక్ష పార్టీ మధ్య పోటాపోటీ గా జరిగిన ఈ ఎన్నికల్లో అధికార పార్టీ దే పై చేయి అని చెప్పుకోవాలి.

# పంచాయతీల అభివృద్ధి బాధ్యత నాది

ఇల్లందు, డిసెంబర్ 12, ప్రభాతవార్త:



గ్రామపంచాయతీల అభివృద్ధి బాధ్యత తనదని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని బొజ్జాయి గూడెం, పూబెల్లి, బాలాజీ నగర్, ఇందిరానగర్, సిఎస్పీ బస్తీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే కోరం కనకయ్య రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను ప్రజలు ఆదరించి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతల్లో చేసి చూపే ప్రభుత్వం అని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగించ దంజరుగుతుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 100కు పైగా పంచాయతీలనుగెలుచుకోవడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్ర భాగాన నిలిచిందని తెలిపారు. అనంతరం పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మండల అధ్యక్షుడు పులి సైదులు, మాజీ వైస్ యంపిపి మండల రాము, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, నరసింహారావు, చిట్టిబాబు, సాకటి భార్గవ్, వల్లాల రంజిత్, పాయం కృష్ణ ప్రసాద్, పీమల వెంకటేశ్వర్లు, బండి ఆనంద్, సందుపట్ల రాజేందర్, మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీమ్, సిపిఐ పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## బానోత్ కృష్ణ కుటుంబానికి శ్రీరామ్ జీవిత బీమా భరోసా

ఇల్లందు, డిసెంబర్ 12, ప్రభాతవార్త:

ఇల్లందు మండలం కేంద్రంలో బోయ్ తండా గ్రామానికి చెందిన బానోత్ కృష్ణ మరణించడంతో మృతుని కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ రీజినల్ మేనేజర్ గంగయ్య, ఇల్లందు బ్రాంచ్ మేనేజర్ సురేష్ ఆధ్వర్యంలో రూపాయలు 12,08,500 చెక్కును నామిని అయిన బానోతు రాజేష్ కు అందజేశారు. కృష్ణ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నందు రూ.50,000 పాలసీ తీసుకోవడం జరిగింది. ఆ పాలసీని ఐదు సంవత్సరాలు రెగ్యులర్గా కట్టడం జరిగింది. ఇటీవల కాలంలో ఆయన మరణించడంతో కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు రూ.12,08,500 భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డివో గంగావత్ సరిత, బానోత్ భీముడు, గూగులోత్ వెంకన్న, జరపాల లక్ష్మణ్, తుమ్మలపాటి సతీష్, ఆఫీస్ స్టాఫ్ లకావత్ నరేష్, బోడ నరేష్, బోయ తండా గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## తిరుమలగిరి మండలంలోని ఉప సర్పంచ్లు వీరే

తిరుమలగిరి డిసెంబర్ 12 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలలో గురువారం జరిగిన ఎన్నికలలో గెలుపొందిన వార్డు మిమ్ములనుండి మండలంలోని వివిధ గ్రామాల ఉపసర్పంచులుగా శుక్రవారం నాడు కొన్నిచోట్ల ఏకగ్రీవంగా కొన్నిచోట్ల ఎన్నికతో నిర్వహించారు బండ్లపల్లి గ్రామ ఉప సర్పంచ్ గా కోక ప్రభాకర్ చింతలకుంట తండా ఉపసర్పంచిగా సోడా ప్రవీణ్ జలాల్పురం ఉపసర్పంచిగా కొమ్ము సోమయ్య కన్నా రెడ్డి కుంట తండా ఉపసర్పంచ్ గా భూక్య నరేష్ కోకా నాయక్ తండ ఉపసర్పంచ్ గా గుగులోతు సుధాకర్ కోటియా నాయక్ తండ ఉపసర్పంచిగా ధరావత్ కిషన్ మామిడాల ఉపసర్పంచిగా వత్తే స్వరూప మరి కుంట తండా ఉపసర్పంచిగా బానోత్ సంధ్య మొండి చింత తండా ఉపసర్పంచిగా శిరీష రాఘవాపురం ఉపసర్పంచ్ గా జి మంజుల రాజా నాయక్ తండ ఉప సర్పంచ్ గా మాలోతు మోహన్ సిద్ది సముద్రం తండా ఉపసర్పంచిగా ధరావత్ బాలు తాటిపాముల ఉప సర్పంచ్ గా బోనాసి ఎల్లమ్మ తొండ ఉపసర్పంచిగా గొలుసుల వెంకన్న వెలిశాల ఉపసర్పంచిగా ఆలకుంట్ల వెంకటమ్మ ఏకగ్రీవంగా ఆయా రిటర్నింగ్ అధికారులచే ఎన్నుకున్నారు. రిటర్నింగ్ అధికారులు వెంటనే వారికి నియామక పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు వార్డ్ మెంబర్లు పంచాయతీ కార్యదర్శులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు

జాజిరెడ్డిగూడెం, డిసెంబర్ 12 (ప్రభాత వార్త)

జాజిరెడ్డిగూడెం మండలంలోని 17 గ్రామపంచాయతీలలో మొత్తం 152 వార్డులకు గురువారం జరిగిన మొదటి విడత ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఎక్కడా పెద్దగా హంగామా, ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా ప్రజలు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 8 గ్రామపంచాయతీలను కైవసం చేసుకుని రెండూ పార్టీల మధ్య ఆసక్తికర పోటీ నెలకొంది. జాజిరెడ్డిగూడెం గ్రామపంచాయతీలో బింగి కృష్ణమూర్తి (కాంగ్రెస్) గెలుపొందగా, అర్వపల్లిలో చిల్లంచర్ల విద్యాసాగర్ (కాంగ్రెస్) ఆధిక్యాన్ని సాధించారు. రామన్నగూడెంలో కర్నాటి వెంకన్న (బీఆర్ఎస్) విజయాన్ని నమోదు చేశారు. కాసర్లపహాడ్లో మంచాల లలిత (కాంగ్రెస్) గెలుపొందగా, పర్సాయపల్లిలో బానోత్ సైదులు నాయక్ (బీఆర్ఎస్) విజయం సాధించారు. బొల్లంపల్లిలో అంకిరెడ్డి వీరాంజనేయులు (బీఆర్ఎస్), తిమ్మాపురంలో బొడ్డు ఇందిరా సోమరాజు (బీఆర్ఎస్) దూసుకుపోయారు. కోడూరులో వల్లపు అవిలమ్మ (కాంగ్రెస్), కొమ్మలలో కుంటిగొర్ల శ్రీనివాస్ (కాంగ్రెస్) విజయం సాధించగా, కోమటిపల్లిలో నున్న యాదగిరి (బీఆర్ఎస్) ఆధిక్యంలో నిలిచారు. కుంచమర్తిలో మేడి వీరాస్వామి (బీఆర్ఎస్), అడివేల (అడివేముల) గ్రామంలో కలకోట శైలేందర్ (బీఆర్ఎస్) గెలుపొందారు. లోయపల్లిలో వల్లపు గంగయ్య (బీఆర్ఎస్), వేల్పుచర్లలో చెరుకు వెంకటమ్మ (కాంగ్రెస్) విజయం సాధించారు. ఉయ్యాలవాడలో పాశం కరుణాకర్ రెడ్డి (కాంగ్రెస్) ఆధిక్యంలో నిలిచారు. నాన్య తండాలో కేలోతు కాంతమ్మ (బీఆర్ఎస్), సూర్యనాయక్ తండాలో సునావత్ కృష్ణ (కాంగ్రెస్) గెలుపొందారు. మొత్తం మీద తొలి విడతలో జాజిరెడ్డిగూడెం మండలంలో రెండు ప్రధాన పార్టీల మధ్య సమాన పోటీ కనిపించింది. ప్రజాస్వామ్య పండుగలా మారిన ఈ ఎన్నికల్లో పెద్ద ఎత్తున పోలింగ్ నమోదవడం ప్రత్యేకతగా నిలిచింది.




## గ్రామాల్లో అభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థుల ను గెలిపించండి

గుండాల, డిసెంబర్ 12 ప్రభాతవార్త:



మండలంలో మూడవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులను గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. బుర్జుబావి, అనంతారం, వెల్మజాల, కొమ్మాయి పల్లి, సీతారాంపురం, మరిపడిగా, మాసాన్ పల్లి, రామారం, బ్రహ్మణ పల్లి, సుద్దాల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇచ్చి ఆర్టీసీ అద్దె బస్సులు, పెట్రోల్ బంకుల నిర్వహణ, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, మహిళల పేరు మీద సోలార్ ప్లాంట్స్, ఇందిరమ్మ ఇండ్ల మంజూరి, అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం మహిళల పేరు మీదనే అందిస్తుందని అన్నారు. గత ప్రభుత్వంలో పది సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం లో అర్హులందరికీ రేషన్ కార్డులు, రేషన్ కార్డులో పిల్లల పేర్ల నమోదు, ప్రభుత్వం ప్రజలందరికీ సన్నబియ్యం అందజేస్తుందని అన్నారు. రేవంతన్న ప్రభుత్వం మహిళలను తన పుట్టింటి ఆడపడుచులుగా భావించి నీలిరంగు చీరలను ఆకాశమంత మనసుతో ఆకాశమంత ఎత్తుకు ఎదగాలనే ఉద్దేశంతో మహిళా సంఘాల సభ్యులను సిరిసిల్లకు పంపించి నచ్చిన డిజైన్లతో చీరలను తయారు చేపించి నాటి ప్రధాని ఇందిరమ్మ పేరుతో చీరలను పంపిణీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వం మహిళలకు ప్రత్యేకమైన పథకాలను పంపిణీ చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. గ్రామాల్లో ఎలాంటి పనులు కావాలన్న గ్రామ ప్రతినిధులు గా కాంగ్రెస్ అనుకూల అభ్యర్థులను గెలిపిస్తే వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వచ్చి నిధులు రాబట్టి అభివృద్ధికి కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు ద్యావ కృష్ణారెడ్డి, కోల్కొండ యాదగిరి, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, డైరెక్టర్ గూడెపు కుమార్, ఎల్లంకి సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థిని గెలిపించండి నిడమనూరు

ప్రభాతవార్త డిసెంబర్12

మండల కేంద్రంలోని బిజెపి బలపరిచిన కన్నబోయిన సరస్వతి సర్పంచ్ అభ్యర్థిని గెలిపించాలని నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగ వర్షిత్ అన్నారు. శుక్రవారం నిడమనూరు మండల కేంద్రంలో ఇంటింటి ఎన్నికలప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆయన తెలిపారు. విద్యావేత్త అయిన మహిళను గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు అధ్యక్షురాలు పెండుటి శిరీష, కన్నెబోయిన సరస్వతి, చిలువేరు రామలింగం, కోటేష్, ఎడ్ల బండి రమేష్, కోటేశ్వరి, శృతి తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట మండలంలో ఉప సర్పంచులు

యాదగిరిగుట్ట, డిసెంబర్ 12, ప్రభాతవార్త

:యాదగిరిగుట్ట మండలంలో ఉప సర్పంచులను శుక్రవారం ఎంపిడిఓ నవీన్ కుమార్ ప్రకటించారు. 23 గ్రామ పంచాయతీలలో ఉప సర్పంచ్ల వివరాలు ఇలా ఉన్నాయి. బహుపేట పొలం లలిత,చిన్న గౌరయిపల్లి సుర శ్రీనివాస్, చిన్న కందుకూర్ కాటం శ్రీకాంత్, చోల్లేరు గవల భాస్కర్, దాతరపల్లి ధీరవత్ నర్సింహ, ధర్మారెడ్డి గూడెం అలకుంట్ల చంద్రకళ, గౌరయిపల్లి బింగి లక్ష్మీపతి, జంగంపల్లి గుండ్ల బాల కృష్ణ రెడ్డి, కచారం బర్మా మోనిక, కంటంగూడెం ఏనుగుల ఉమా, లప్ప నాయక్ తండ ధీరావత్ లక్ష్మి, మహబూబపేట సోకం అనిత, మైలారగూడెం బండి అశోక్ కుమార్, మల్లాపురం జిన్నా బాలరాజు, మర్రిగూడెం దుంపాల ఎల్లేష్, మాసాయిపేట పాశం సంగీత, పెద్దకందుకూరు సీసా రమేష్, రాళ్లజనగాం భూషమైన కుమార రాజా, రామజీపేట యాట పరుశురాములు, సాధువెల్లి డొంకన శ్రీకాంత్, సైదాపురం దుంబాల వెంకట్ రెడ్డి, తాళ్లగూడెం పిట్టల గోవర్ధన్, వంగపల్లి చిన్నం మల్లయ్య ఎన్నికయ్యారు.

## సి పి ఐ , బలపర్చిన అభ్యర్థులనే గెలిపించండి ఎం ఎల్ సి సత్యం

మోటకొండూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికలలో సి పి ఐ, బలపర్చిన సర్పంచ్, వార్డు సభ్యులను బడుగు బలహీన వర్గాల అభ్యర్థులనే అధిక మెజార్టీతో గెలిపించాలని నల్లగొండ జిల్లా సి పి ఐ కార్యదర్శి, ఎం ఎల్ సి నెల్లికంటి సత్యం అన్నారు.ఆయన శుక్రవారం మోటకొండూరు మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ గ్రామ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే వారిని సర్పంచిగా ఎన్నుకోవాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇ ఇమ్రాన్, రేగు సిద్దయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వంగపల్లి శ్రీనివాస్ ,ఇందిర కాంగ్రెస్ మండల నాయకులు సిరబోయిన మల్లేష్ యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి సిపిఐ గాధగాని మాణిక్యం, టిఆర్ఎస్ మోటకొండూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూమండ్ల యాదయ్య ,సిపిఐ



బిఆర్ఎస్ నాయకులు ఆలేటి బాలరాజు, బీరకాయల మల్లేష్, గణేశ్, జీవికలపల్లి పాండు, గొట్టిపాముల సునీల్ ,బొట్ల నర్సింలు ,అనంతుల జంగారెడ్డి, కొల్లూరు స్వామి, వంగపల్లి మహేందర్, రేగు యాదయ్య ,బోలగాని లక్ష్మీనారాయణ ,వస్పరి బీరయ్య ,బోగారం పాండు, ఎత్తరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## నారంవారిగూడెంలో బిఆర్ఎస్ అభ్యర్థిని ముమ్మర ప్రచారం

### పాల్గొన్న మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

మండల పరిదిలోని నారంవారిగూడెం గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిని మనుగొండ నాగమణి శుక్రవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. డోర్ టు డోర్ నిర్వహించిన ప్రచారంలో మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొని సర్పంచ్ అభ్యర్థిని మనుగొండ నాగమణి గుర్తు అయిన కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మనుగొండ వెంకటముత్యం, లగడపాటి మల్లకార్జునరావు, తెల్లమేకల వెంకటేశ్వరావు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత అల్లిగూడెంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

మండల పరిధిలోని పాత అల్లిగూడెం గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ నుండిపోటీ చేస్తున్న కుంజా శ్రీను జోరుగా ప్రచారం సాగిస్తున్నారు. శుక్రవారంపంచాయతీ పరిధిలోని ఓటర్లను కలుసుకున్న ఆయన కాంగ్రెస్ రెండేళ్ల కాలంల చేసిన చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ తనను గెలిపంచాల ప్రతీ ఒక్కరిని కలుసుకొని ముమ్మర ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలువురు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యలపై క్షేత్ర స్థాయి పర్యటన

### ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్న అసిస్టెంట్ కలెక్టర్



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

అసిస్టెంట్ కలెక్టర్ సౌరభ్ శర్మ నేతృత్వంలో అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించారు. కలెక్టర్‌తోపాటు ఈ పర్యటనలో మున్సిపల్ కమీషనర్ నాగరాజు, ఇంజనీరింగ్, శానిటేషన్,టౌన్ ప్లానింగ్ విభాగాల సిబ్బంది



మోడల్‌కాలనీ, జారె కాలనీల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మోడల్ కాలనీలో వీధులపరిస్థితి, డ్రైనేజీ వ్యవస్థ, శానిటేషన్, చెత్త సేకరణ విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. దెబ్బతిన్న రోడ్లను, మూసుకుపోయిన కాలువలను, చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను పరిశీలించి అధికారులకు దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచించారు. కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.ప్రజలు పడుతున్న ఇబ్బందులను విని తక్షణ చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ కాలనీలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడాలని వారి సమస్యలను సకాలంలో పరిష్కరించడం ప్రభుత్వం, మున్సిపాలిటీ ప్రధాన బాధ్యత అని అన్నారు. ఎక్కడ సమస్య ఉంటే అక్కడికే వచ్చి పరిశీలించి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపిల సమావేశం



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేటలో ఆర్ఎంపి, పిఎంపి, సిపి, ఇపి సంఘం నూతన కమిటీ ఎన్నికపై శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రధానంగా మున్సిపాలిటీ పరిధిల పనిచేస్తున్న ఆర్ఎంపిలు, పిఎంపి వైద్యుల యూనియన్‌ల మధ్య గత కొంత కాలంగా అంతర్గతంగా సాగుతున్న మనస్పర్ధల నేపథ్యంలో ఈ సమావేశం హాట్ హాట్‌గా సాగింది. ప్రధానంగా యూనియన్‌లో కీలక స్థానాల కోసం పోటాపోటీ జరుగుతున్న నేపథ్యంలో సంఘ పెద్దలు నూతన కమిటీ ఏర్పాకు పారదర్శకంగా సహకరించేందుకు ఒకరికి ఒకరు సహకరించాలని కోరినట్లు తెలుస్తుంది.

## ఎన్నికల ప్రచారంలో ఖర్చుల హోరు..

**అభ్యర్థులకు పెరిగిన టెన్షన్. ప్రచారాలు చేస్తే భారాలు.. చేయకపోతే ఓట్లు రావని భయం. సర్పంచ్ రేసు నిర్ణయకంగా. గ్రామాలలో రాజకీయ గాలి బాగా వీచినా.. ఖర్చులే పెద్ద అడ్డంకి. ఖర్చులు పెరుగుదలపై అభ్యర్థుల అయోమయం. సర్పంచ్ ఎన్నికల హాట్ టాపిక్.**

ఏన్కూరు,డిసెంబర్ 12, ప్రభాతవార్త

:గ్రామాలలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలు..గ్రామస్థాయిలో రాజకీయ ఉ త్సాహాన్ని పెంచాయి. ప్రతి గ్రామంలోనూ అభ్యర్థుల తమ ఆదిక్యతను చా టుకోవడానికి బలమైన ప్రయత్నాలు చేస్తున్నారు.అయితే ఈసారి గ్రామాల లో ఎన్నికల వాతావరణం సాధారణంగా కాకుండా చాలా కాస్లీగా మారింద ని చెబుతున్నారు.గ్రామాల అభివృద్ధి కోసం తమ సేవలను అందిస్తామని చె బుతున్న అభ్యర్థులు..ప్రచారం కోసం భారీగా ఖర్చు పెట్టాల్సిన స్థితి కనిపి స్తుంది.దీంతో అభ్యర్థులలో ఆర్థిక భారం పెరిగి..కొత్త రకమైన ఒత్తిడి నెలకొంది. ప్రచార ఖర్చులు రెట్టింపు..ఈసారి ఎన్నికలలో ప్రచార ఖర్చులు అంచనాలకు మించి పెరిగినట్లు అభ్య ర్థులు చెబుతున్నారు.గ్రామాలలో తిరుగుతూ.. ప్రజలతో మమేకమవడం..ఆ తిథ్యం ఇవ్వడం..ప్రచార వాహనాలు.. బ్యానర్లు.. పోస్టర్లు..ప్రింటింగ్ ఖర్చులు అన్ని భారీగా పెరిగాయి.ముఖ్యంగా సాయంత్రం సమావేశాలకు విచ్చేసి కా ర్యకర్తలకు భోజనం.. అల్పాహారం.. ప్రయాణ ఖర్చులు వంటివి భరించడం ఎంతో భారంగా మారింది.గతంలో పోలిస్తే ఈసారి ప్రచారంలో పాల్గొనే వారి సంఖ్య కూడా పెరిగింది.దీంతో ప్రతి రోజు ఖర్చులు..మరింత పెరిగి అభ్యర్థు లు అయోమయంలో ఉన్నారు. గ్రామాలలో సపోర్ట్ ఖర్చులు. ఎన్నికల పనిలో పాల్గొనే వారికి భోజనం..టి చెక్క..వాహనాల కోసం డీజిల్.. చిన్న చిన్న ఖర్చులు కూడా కలిపితే రోజుకు వేలల్లో ఖర్చు అవుతుందనిఅభ్య ర్థులు చెబుతున్నారు.ప్రచారములో పాల్గొనే ప్రతి వ్యక్తికి కనీసం ఖర్చు పెట్టా ల్సిన పరిస్థితి రావడం అభ్యర్థు లకు మరింత ఆర్థిక భారం కలిగిస్తోంది. ఈ కా రణంగా సర్పంచ్ ఎన్నికలు ప్రజా ప్రతినిధి ఎన్నికల్లా కాకుండా పెద్ద స్థాయి ఎ న్నికల్లా మారుతున్నాయి.ప్రజల్లో ఆసక్తి..అభ్యర్థులలో



ఆందోళన.. గ్రామాలలో ప్రజలు ఎన్నికల పట్ల మంచి ఆసక్తి చూపుతున్నారు.అభ్యర్థులు కూడా ప్రజల అంచనాలను తీర్చేందుకు ప్రచారాన్ని మరింత జోరుగా చేస్తున్నారు.కానీ ప్రజల ఆశలు.. ప్రచార విధానాలు..గ్రామాలలో సభ్యత్వ పెరుగుదలపై..అభ్యర్థులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నాయి.ప్రచారం చేయకపోతే ఓట్లు రావు.. చేయాలంటే భారీగాఖర్చువుతోందని పలు అభ్యర్థులు ఆందోళ న వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిస్థితి కొత్తగా పోటీ చేసిన అభ్యర్థులకు మరింత సవాలుగా కనిపిస్తోంది. గ్రామ రాజకీయాలలో కొత్త చర్చకు దారి తీసాయి.ప్రజాసేవ కోసం పోటీ చేస్తున్నప్పటికీ..ప్రారంభంలో ఎంత ఖర్చు పెట్టాల్సి రావడం సరైందా ? అనే ప్రశ్న గ్రామాల్లో వినిపిస్తోంది.అదే సమయంలో అభ్యర్థులు కూడా భవిష్యత్తులో అభివృద్ధి పనులు చేయడానికి సరిపడే ని ధులు ఎలా సమకూర్చుకోవాలి..అనే ఆలోచనలో పడుతున్నారు.మొత్తంగా సర్పంచ్ ఎన్నికలు ఖర్చుల పరంగా తీవ్రంగా చర్చకు వస్తున్నాయి.

# ఎన్నికలంటే డబ్బు..మద్య మేనా

**భవిష్యత్తు బాధ్యతపై సోయి లేకుంటే ఎలా..!**

**ఓటర్ ఓటు విలువ తెలుసుకునేదెప్పుడు.**

. .ఏన్కూరు,డిసెంబర్ 12, ప్రభాతవార్త

:మండలంలో ఎన్నికల ప్రచారం రోజురోజుకు వేడెక్కుతున్నా..క్షేత్రస్థాయిలో ప్ర చార సరళి పై తీవ్రమైన సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఎన్నిక ల ప్రవర్తనా నియమావళిని ఎంతవరకు పాటిస్తున్నారు? ప్రచారంలో డబ్బు.. మద్యం పంపిణీ జరుగుతోందా? అన్న విషయాలపై బాధ్యత వహించాల్సిన ఎన్నికల అధికారుల పర్యవేక్షణ ఏ మేరకు ఉందనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది.ఎన్నికలంటే ధనం..ధనం లేనిదే బయట అడుగుపెట్టలేని పరిస్థితి.. అలాంటి అభ్యర్థులు విచ్చలవిడిగా ఖర్చు పెడతారు..మండల వ్యాప్తంగా ప్ర చారం ఏవిధంగా జరుగుతుంది? చూడవలసిన బాధ్యత ఎలక్షన్ అధికారు లకు ఉందా..? లేదా? అని స్థానిక ప్రజలు..మేధావులు ప్రశ్నిస్తున్నారు.నిజానికి..ఎన్నికల ప్రక్రియ సక్రమంగా..నిబంధనలకు అనుగుణంగా జరిగేలా చూడా ల్సిన పూర్తి బాధ్యత అధికారులదే.వారి నిఘా లోపించడం వల్లనే అనైతిక ప ద్ధతులకు తావు లభిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఎన్నికలంటే కేవలం..డబ్బు..మద్యం..కాదు..!నేటి ఎన్నికలు డబ్బు..మద్యానికే పరిమితమవుతున్నాయా అనే బాధాకర మైన వాస్తవాన్ని ప్రజలు గమనిస్తున్నారు.భవిష్యత్తు..బాధ్యతపై సోయి లేకుంటే ఎలా..! అని నిట్టూరుస్తున్నారు.ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అనేవి ఐ దేళ్ల భవిష్యత్తును నిర్ణయించే అతి పవిత్రమైన ప్రక్రియ..డబ్బు..ప్రలోభాలకు లొంగి ఓటు వేయడం అంటే వేయడం అంటే..మన భవిష్యత్తును మనమే తా కట్టు పెట్టుకోవడమే అవుతుందని గుర్తించాలి.ఓటరు మేలుకో..నిజమైన నాయకుడిని ఎంచుకో.. నిజమైన మార్పు రావాలంటే..ఓటర్ తన బాధ్యతను గుర్తించాల్సిన సమయ ము ఆసన్నమైంది.

మనం ఎంచుకునే నాయకుడు..కేవలం ఎన్నికలప్పుడే కా కుండా..ఎల్లప్పుడూ జనాలకు అందుబాటులో ఉంటూ..సేవ చేసే నాయకు డు ఎవరో..గుర్తించాల్సిన బాధ్యత పూర్తిగా ఓటర్ పైనే ఉంది.నాయకుల వా రి ఆలోచనలు..వారు గ్రామాల అభివృద్ధి కోసం గతంలో చేసిన కృషిని తెలు సుకోవాలి.ఓటర్ ఓటు విలువ తెలుసుకునేది



ఇంకెప్పుడు..?ఈ సమాధానం ఇప్పుడే దొరకాలి.మన ఓటుతో వ్యక్తిగత లాభాల కన్నా..గ్రా మం అభివృద్ధి చెందుతుందా..లేదా అన్నదానిపై దృష్టి పెట్టాలి.యువతే కీలకం..ఓటు విలువను తెలుసుకో..! ముఖ్యంగా నేటి యువతపైనే గ్రామ భవిష్యత్తు ఆధారపడి ఉంది.బాధ్యతగా ఓటు వేయడం..సరియైన నాయకుడిని ఎంచుకోవడం ద్వారానే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి.కేవలం సోషల్ మీడియా పోస్టులు..వారిచ్చే హామీలను నమ్మకుండా.. అభ్యర్థుల నిజాయితీని..సేవ స్ఫూర్తిని పరిశీలించాలి.యువత మేలుకో..ఓటు విలువ తెలుసుకో అన్న నినాదం ఇప్పుడు ప్రతిధ్వనించాలి.. ప్రలోభాలకు దూరంగా ఉండి.. నిస్వార్థ సేవకులను ఎన్నుకుంటేనే..మండలం అభివృద్ధి పథములో పయనిస్తుంది.ఇందుకు అధికారులు తమ నిఘా పెం చాలి.యువత తమ బాధ్యతను నిష్పక్ష పాతముగా అభివృద్ధిని దృష్టిలో పె ట్టుకొని నిర్వర్తించాలి.




## అంగన్వాడి టీచర్ మృతి

కారేపల్లి,డిసెంబర్ 12: ప్రభాతవార్త



ఎన్నికల విధులు నిర్వహిస్తూ సొమ్మసిల్లి పడిపోయి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అంగన్వాడి టీచర్ మృతి చెందిన సంఘటన శుక్రవారం సింగరేణి మండలంలో చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.సింగరేణి మండలం బాజుమల్లాయిగూడెం అంగన్వాడీ కేంద్రంలో టీచర్గా పని చేస్తున్న వనపట్ల విజయ కుమారి(51)కీ మొదటి విడత పంచాయతీ ఎన్నికలలో భాగంగా కొనిజర్ల మండలంలో విధుల్లో ఎంపిక చేశారు.

అయితే ఈనెల 10వ తేదీన ఎలక్షన్ డ్యూటీ కొరకు కొనిజర్ల మండలం చేరుకుంది..ఎన్నికల విధులు పాల్గొన్న ఆమె స్పృహ తప్పి కింద పడిపోవడంతో సంబంధిత అధికారులు ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె ఆరోగ్యం మరింత క్షీణించడంతో శుక్రవారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతురాలికి భర్త, కుమార్తె ఉన్నారు.ఇదిలా ఉండగా ఎన్నికల విధులు నిర్వహిస్తూ అనారోగ్యానికి గురై చనిపోయిన అంగన్వాడి టీచర్ కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ స్థానికులు గ్రామంలో ఆందోళన చేపట్టారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రింటర్ అందజేత.

ఏన్కూరు,డిసెంబర్ 12, ప్రభాతవార్త

:మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాడు చదువుకున్న ఏన్కూరు మండల పరిధిలోని శ్రీరామగిరి గ్రామానికి చెందినపూ ర్వ విద్యార్థి గంగవరపు రమేష్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రింటర్ ను అందజేశాడు.తాను చదువుకున్న జూనియర్ కళాశాల ఎలా ఉన్నదని..చూ డటానికి వచ్చిన పూర్వ విద్యార్థి గంగవరపు రమేష్ కళాశాలకు వచ్చి కళాశా ల స్థితిగతులను ప్రిన్సిపాల్ సింహాచలం ను అడిగి తెలుసుకున్నాడు.జూనియర్ కళాశాల లో ప్రింటర్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని కళాశాల ప్రిన్సిపాల్




సింహాచలం పూర్వవిద్యార్థి దృష్టికి తీసుకెళ్లాడు.వెంటనే స్పందించి న పూర్వ విద్యార్థి గంగవరపు రమేష్ తాను చదువుకున్న జూనియర్ కళాశా లకు తనకు చేతనైనంత సహాయం అందించాలనే ఉద్దేశంతో తన సొంత ఖ ర్చులతో అప్పటికప్పుడే ఆన్ లైన్ లో కొత్త ప్రింటర్ ఆర్డర్ చేసి రూ.పది వేలు రూపాయలు విలువగల ప్రింటర్ ను కళాశాలకు అందజేశాడు. అట్టి ప్రింటర్ ను జూనియర్ అసిస్టెంట్..యం లావణ్య ప్రింటర్ ను అందుకున్నారు.కళా శాల ప్రిన్సిపాల్ సింహాచలం కోరిక మేరకు పూర్వ విద్యార్థి రమేష్ తక్షణమే ప్రింటర్ ఆన్ లైన్ ద్వారా ఇప్పించడంతో కళాశాల సిబ్బంది..ఆధ్యాపక..ఆ ధ్యాపకేతర బృందం..పూర్వ విద్యార్థి రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.గత 30 ఏళ్ల క్రితం చదువుకున్న జూనియర్ కళాశాలలో చదువుకున్న గంగవరపు రమేష్..అట్టి కళాశాలను గుర్తుంచుకొని తనకు చేతనైనంత సహాయం చేయ డం వల్ల అతని పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

## వృద్ధులను ఆదుకుందాం సేవలందిద్దాం

## మాజీ కౌన్సిలర్ మాదినేని సునీ త



వైర రూరల్ డిసెంబర్ 12 ప్రభాతవార్త

వైరా మండలం గొల్లపూడి వృద్ధుల విశ్వాస వసతి గృహం నందు మేడిది సుబ్బయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో మాదినేని లక్ష్మణరావు నాగరాణి దంపతుల చొరవతో ఆశ్రమల్లో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత మాట్లాడుతూ వృద్ధులను ఆదుకోవాలని వారికి సేవలు అందించాలని వృద్ధులను పిల్లలతో సమానంగా చూడాలని అన్నారు. వృద్ధాశ్రమాలు ఉండటం బాధాకరమైన కొన్ని సందర్భాల్లో ఉండటం కనిపిస్తుందని ఆమె తెలిపారు ఆశ్రమనిర్వాహకులు ఎంతో బాధ్యతతో అంకితభావంతో వృద్ధులను ఆదుకుంటున్నారని వారి కావలసిన వైద్య సేవలను కూడా అందిస్తూ పౌష్టికమైన ఆహారం అందిస్తున్నారని వారి వ్యక్తిగతంగావారికి మానసికంగా కూడా సేవలందిస్తూ వారిని ఆదుకోవాలని చలికాలంలో వారిని ప్రత్యేక శ్రద్ధతో చూడాలని ఆశ్రమ నిర్వాహకులకు సూచించారు

వారి కట్టుబట్ట విషయంలో కూడా శ్రద్ధ వహించాలనిఈ సందర్భంగా సునీత తెలిపారు. మేడిది సుబ్బయ్య ట్రస్టు నిర్వాహకులు వారి కుమారుడు మేడిది వెంకటేశ్వరరావు వారి జ్ఞాపకార్థం అనేక సేవా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం అందిస్తున్నారని అందులో భాగంగా ఈరోజు వసతి గృహంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం మంచి సేవా కార్యక్రమాన్ని ఆమె తెలిపారు అనంతరం ఆశ్రమ నిర్వాహకులు మాదినేని లక్ష్మణరావు నాగరాణి దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు లయన్స్ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్ నల్లమోతు లక్ష్మీనారాయణ రంగా సత్యనారాయణ నాని కృష్ణ ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## విలేకరి గుడెల్లికి మాతృవియోగం

కారేపల్లి : డిసెంబర్ 12 ప్రభాతవార్త



కారేపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్టు గుడెల్లి శ్రీనివాసరావుకు శుక్రవారం మాతృవియోగం కల్గింది. గుడెల్లి సోమమ్మ(85) వృద్ధాప్య అనారోగ్యంతో బాధపడుతుంది. పరిస్థితి విషమించి అమె మృతి చెందారు. మృతురాలికి కుమారుడు గుడెల్లి శ్రీనివాసరావు జనం సాక్షి విలేకరిగా పని చేస్తుండగా ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. సోమమ్మ మృతదేహాన్ని కారేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు కొండపల్లి వెంకటేశ్వర్లు, కోశాదికారి పాలిక శ్రీను, కార్యదర్శి బాదావత్ రాము, ఉపాధ్యక్షులు కొత్తూరి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి బానోత్ బాలు, సీనియర్ జర్నలిస్టులు అనంతారపు వెంకటాచారి, ఏపూరి లక్ష్మినారాయణ, పగడాల నాగేశ్వరరావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు సందర్శించి నివాళ్లు ఆర్పించారు.

## మండలానికి చేరిన బ్యాలెట్ బాక్స్‌లు

కారేపల్లి డిసెంబర్ 12 ప్రభాతవార్త :

గ్రామపంచాయతీ మూడో విడుత ఎన్నికలు ఈనెల 17 నిర్వహించటానికి అధికారులు సన్నహాలు చేస్తున్నారు. దానిలో భాగంగా శుక్రవారం సింగరేణి మండలానికి బ్యాలట్ బాక్స్‌లు వచ్చాయి. వాటిని ఎన్నికల సామాగ్రీ పంపిణి, స్వాధీన కేంద్రమైన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిల్వచేశారు. ప్రత్యేక వాహనంలో జిల్లా అధికారుల పర్యవేక్షణలో వచ్చిన 370 బ్యాలట్ బాక్స్‌లు మండల కేంద్రానికి చేరుకున్నాయి. బ్యాలెట్ బాక్స్‌లను ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ దగ్గరుండి స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. ఈనెల 17వ తేదీన జరగనున్న పంచాయతీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## ఎటువంటి ఊరేగింపులకు అనుమతి లేదు

్వైరా టౌన్ డిసెంబర్ 12 (ప్రభాతవార్త)



మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు వైరా మండలంలో ప్రశాంతంగా జరగటానికి సహకరించిన ప్రజలకు మరియు రాజకీయ పక్షాలకు వైరా ఎస్సై పి రామారావు కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి సంబంధించి ఈనెల 17వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎటువంటి ఊరేగింపులకు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని ఎవరైనా ఉల్లంఘిస్తే అట్టి వ్యక్తిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా సంబంధిత గెలుపొందిన అభ్యర్థిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుందని ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని గెలుపొందిన అభ్యర్థులందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వైరా మండలంలోని 16 మంది బీజే యజమానులను గతంలోనే వినాయక నిమజ్జనాల సందర్భంగా ఆరు నెలల పాటు సత్ప్రవర్తన కొరకు నిబంధనను ఉల్లంఘించకుండా లక్ష రూపాయల పూచికతతో బైండోవర్ స్థానిక తహసిల్దార్ ఎదుట చేపించామని. అట్టి బైండోవర్ ఫిబ్రవరి నెల వరకు అమలులో ఉంటుంది కాబట్టి నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా డీజే యజమానులను ఈరోజు పోలీస్ స్టేషన్కు పిలిపించి వారికి తెలియజేశామని సమీప మండలాల నుంచి ఎవరైనా డిజె తీసుకుని వస్తే అట్టి వాహనాలు జప్తు చేయబడతాయని ఈ సందర్భంగా తెలిపారు అందరూ కూడా ఎన్నికల కోడ్ పూర్తయ్యేంతవరకు నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా కోరారు.

# కాకర్ల రేవతి“ గెలుపు కోసం “మధుబాబు,“ వినూత్న ప్రచారం....




## గంగారం వీధుల్లో ప్రజలతో “మధుబాబు“

**సత్తుపల్లి డిసెంబర్ 12 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గంగారం గ్రామపంచాయతీ కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకర్ల రేవతి గెలుపు కోసం గ్రామ అభివృద్ధి ప్రదాత మండల యువ కాంగ్రెస్ నేత, దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) రాజకీయ అనుభవజ్ఞులగలవారిలాగా,రాజకీయ అనుభవ దీశాలిగా తనదైనశైలిలోవ్యూహాత్మకంగా వినూత్న స్థాయిలో పగలు రేత్రి అని తేడా లేకుండా ప్రజలతో మమేకమై గ్రామ వీధుల్లో ప్రచారంనిర్వహిస్తూ ఓటర్లను తనవైపుమళ్ళించుఉంటున్నారు. గంగారం గ్రామపంచాయతీలో ఇప్పటికే తన సొంత నిధులతో కోట్లాది రూపాయలు విలువైన గ్రామానికి అవసరమైన, ప్రజలకు కావలసిన, అన్ని కులాల వారికి కమ్యూనిటీ భవనాలు, దేవాలయాలు, చర్చిలు, మసీదులు, గ్రామంలో సిసి రోడ్లు, బేతపల్లి చెరువులో బతుకమ్మ ఘాటు మెట్లు, ప్రధాన రహదారిలో బస్సు షెల్టర్, సీసీ కెమెరాలు ఏర్పాటు, ప్రజల కోసం ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేసి ఉచితంగా ప్రతి సీజన్లో త్రాగునీరు సప్లై చేయటం ఇలాంటి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపడుతూ వస్తున్న దాసరి మధుమోహన్ రెడ్డి సర్పంచ్ అభ్యర్థి కాకర్ల రేవతి నీవెంటబెట్టుకొని తన సైన్యంతో పంచాయతీలోని, నాచారం రోడ్డు, గట్టు బజారు, చాకలి బజారు, తూర్పు బజార్, యానాదుల కాలనీ, యాదవ బజార్, పాత ఎస్సీ కాలనీ, గంగారం ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న ప్రతి ఇంటింటికి ఇప్పటికే మూడు విడతలుగా తిరిగి ఓటర్లను తనదైన శైలిలో కత్తెర గుర్తుకు ఓట్లు అభ్యర్థిస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రతి రోడ్డు, ప్రతి వీధిలో మధుబాబు వచ్చారంటూ గుంపులు గుంపులుగా మహిళలు,ఆయన దగ్గర కెళ్ళి ఆయనకు మద్దతు ఇవ్వటంతో పాటు, మీ వెంటే మేముంటాం అంటూ హామీలు ఇస్తున్నారు. మహిళలతో సైతం మధుమోహన్ రెడ్డి మీకు ఇంకా ఏమి కావాలి చెప్పండిచేసి పెడతానంటూ వారితో మాట్లాడుతూ వారికి హామీ ఇస్తున్నారు. ఇటీవల కాలంలో గ్రామంలో కోట్లాది రూపాయలు సొంత నిధులతో చేసే అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందతో వచ్చిన రాష్ట్ర వ్యవసాయ శాఖ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సైతం వేదికపై మాట్లాడుతూ మధు మోహన్ రెడ్డి (మధుబాబు) లాంటి వ్యక్తులు గ్రామానికి ఒకరు ఉంటే ప్రభుత్వంతో పని ఉండదని ఈ గ్రామస్తులు చాలా అదృష్టవంతులని కితాబ్ ఇవ్వటం విధితమే. మధుబాబు వెంట ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు కోలగట్ల చెన్నారావు, కావేటి అప్పారావు, కోట మర్తి రమేష్, జల్లిపల్లి వాసుదేవరావు, కరాటే రమేష్, కోటమర్తి జోహార్ లాల్, మొగిలిచర్ల భాస్కరరావు, ఎస్ కే సుభాని, కోటా శీను, తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్న వారిలో ఉన్నారు.



## అప్పారావు విజయం కోసం రజిక సంఘం మద్దతు...

**సత్తుపల్లి డిసెంబరు 12 ప్రభాతవార్త**

మండలంలోని గంగారం గ్రామపంచాయతీలోని 11వ వార్డు కాంగ్రెస్ బలపరిచిన వార్డు నెంబర్ గా కావేటి అప్పారావు గౌను గుర్తుపై పోటీ చేస్తున్నాడు. అప్పారావు గెలుపు కోసం రజక సంఘం అధ్యక్షుడు కొండపల్లి పల్గు నుడు ఆధ్వర్యంలో ఆ సంఘ సభ్యులు కావేటి వెంకటేశ్వర్లు, కావేటి వెంకటప్పయ్య, గరుడపల్లి వెంకటేశ్వర్లు, గజవల్లి శివయ్య, గజవల్లి నాగేశ్వరరావు, ల ఆధ్వర్యంలో 11వ వార్డులోని ఓటర్లను అభ్యర్థిస్తూ అప్పారావు విజయం కోసం సంఘ సభ్యులు ఇంటింటా ప్రచారం చేస్తూ అహర్నిశలు కృషి చేస్తున్నారు. మాజీ మండల వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి ( చిట్టి నాయన) తనయుడు గ్రామ అభివృద్ధి ప్రదాత మండల యువ కాంగ్రెస్ నేత దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) ఆర్థిక సహాయంతో చాకలి కులస్తులకు దాదాపు 50 లక్షల రూపాయల అంచనాతో కమ్యూనిటీ ఆలు నిర్మాణం చేపట్టామని తాను వార్డు నెంబర్గా గెలిచిన తర్వాత భవిష్యత్తులో నిరుపేదలైన తమ కులస్తులకు ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు, తోపాటు ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి పథకం అర్హులైన వారందరికీ అందే విధంగా తన సాయి శక్తుల కృషి చేస్తానని 11వ అవార్డు అభ్యర్థి కావేటి అప్పారావు ఓటర్లకు హామీ ఇస్తున్నారు. గౌను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఓటర్లను రజక సంఘం నాయకులు కొండపల్లి మహేష్ కొండపల్లి వీరభద్రరావు మడిచర్ల వెంకటేశ్వరరావు నిమ్మటూరు వెంకటేశ్వరరావు తదితరులు అప్పారావు గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.



## ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోండి

**పెనుబల్లి, డిసెంబర్ 12,ప్రభాతవార్త**

ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలనుద్దేశించి సమస్యాత్మక గ్రామం రామచంద్రరావు బంజర గ్రామంలో సీఐ సత్తుపల్లి రూరల్, యం. యల్. ముత్తి లింగయ్య, ఎస్ ఐ కే. వెంకటేష్ లతో కలిసి గ్రామస్థులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ సక్రమంగా నిర్వహించాలని, అందుకు అందరూ సహకరించాలని, ఎవరైనా రెచ్చగొట్టే విధంగా గొడవలు గాని జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని గ్రామస్తులను కోరారు. ఒకవేళ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



### ఎన్నికలకు సహకరించిన అధికారులకు ధన్యవాదాలు

## ఎంపీడీవో బుగ్గ నారాయణ

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :**

12 సంవత్సరాల తర్వాత భద్రాచలం పట్టణంలో సర్పంచ్,వార్డు మెంబర్ల ఎన్నికలు జరగటం శుభ పరిణామమని భద్రాచలం ఎంపీడీవో బుగ్గ నారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భద్రాచలం పట్టణంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో, అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన ఓటర్లకు మండల స్థాయి అధికారులకు పోలీస్ శాఖ, రెవిన్యూ శాఖ,గ్రామపంచాయతీ సిబ్బందికి స్థానిక ప్రభుత్వ అధికారులకు, రాజకీయ పార్టీ ప్రజా ప్రతినిధులకు అన్ని విధాలుగా సహకరించిన ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా భద్రాచలం మండల ప్రజా పరిషత్ శాఖ అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, ఎలాంటి లోటుపాట్లు రాకుండా, విధులు నిర్వహించిన మా శాఖ సిబ్బందికి కూడా అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు.



# కిష్టారంలో“ నరుకుల్ల రాజేశ్వరి“ ముమ్మరప్రసారం...

## కాంగ్రెస్ తోబిఆర్ఎస్ పొత్తు....

**సత్తుపల్లి డిసెంబర్ 12 ప్రభాతవార్త**

సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామపంచాయతీలో ఈనెల 17వ తేదీన జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నరుకుల్ల రాజేశ్వరి అప్పారావు(కత్తెర గుర్తుపై) గ్రామంలో గెలుపు కోసం శుక్రవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. పంచాయతీలో ఉన్న 12 వార్డులు ఉండగా బిఆర్ఎస్ పార్టీకి వైస్ ప్రెసిడెంట్ తో పాటు సగంవార్డులు ఇచ్చే ఒప్పందంతో ఒప్పందం కుదరటంతో సర్పంచ్ నరుకుల్ల రాజేశ్వరి గెలుపు కోసం బిఆర్ఎస్ నాయకత్వం కాంగ్రెస్తో పొత్తు పెట్టుకొని ప్రచారంలో ముమ్మరంగా కొనసాగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల కాలంలో గ్రామంలో చేసిన కోట్లాది రూపాయల అభివృద్ధి , సంక్షేమ పథకాలు, భవిష్యత్తులో సర్పంచ్ గా గెలిచిన తర్వాత గ్రామానికి అవసరమైన,ప్రజలకు కావలసిన, పనులు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ల సహాయ సహకారాలతో పనులు చేయటానికి తాము అందుబాటులో ఉంటామని సర్పంచ్ అభ్యర్థి నరుకుల్లా రాజేశ్వరి అప్పారావు ప్రజలకు వివరిస్తూఓట్లుఅభ్యర్థిస్తున్నారు. ఇప్పటికే గ్రామంలో ఎమ్మెల్యే సహాయ సహకారాలతో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించామని, అలాగే సింగరేణి బాంబు బ్లాస్టింగ్ వాళ్ళ దెబ్బతిన్న బాధిత కుటుంబాల వారినీ గుర్తించి, వారికి ఇల్లు నిర్మాణాలు చేపట్టటం జరుగుతుందని, అలాగే అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇప్పించి ప్రతినెల వారికి సన్న బియ్యం కార్డు ద్వారాపంపిణీ చేస్తున్నామని, గ్రామంలో సిసి రోడ్లు, హైస్కూల్లో కమ్యూనిటీ హాలు, తదితర ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని, సర్పంచ్ అభ్యర్థిగా కత్తెర గుర్తుపైపోటీ చేస్తున్న తనకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని తద్వారా పంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దానని సర్పంచ్ అభ్యర్థి నరుకుల్లా రాజేశ్వరి అప్పారావు ఓటర్లకు హామీ ఇస్తున్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, అంబేద్కర్ నగర్ కాలనీ, ప్రధాన రహదారుల్లోని ఇళ్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం కలిసి నరుకుల్ల రాజేశ్వరి అప్పారావు కత్తెర గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు మాజీ సొసైటీ అధ్యక్షులు రావి నాగేశ్వరరావు, మాజీ ఉప సర్పంచ్ లు కొలపనేని ధనంజయ్, ములగల పాటి విష్ణువర్ధన్ రావు, మారోజు నాగేశ్వరరావు, నరుకుల్లారవి, మాచినేని సత్యనారాయణ, చిలుకూరి మోహన్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ పాలకుర్తి సునీత రాజు, కోడిమెలఅప్పారావు ,పలువురుబిఆర్ఎస్ నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు.



## పోలింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

### డీపీఓ ఆశాలత వెల్లడి

**నేలకొండపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:**

స్థానిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలో రెండో విడతలో జరిగే పోలింగ్ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత అధికారులను ఆదేశించారు. శుక్రవారం నేలకొండపల్లి లోని పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రంను,కొత్తకొత్తూరు లోని ఎన్నికల మెటీరియల్



పంపిణీ కేంద్రంలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా డిపిఓ ఆశాలత మాట్లాడుతూ జిల్లాలో రెండో విడత జరిగే గ్రామాలలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. నేలకొండపల్లి మండలం లోని 32 గ్రామ పంచాయతీలలో మూడు పంచాయతీలు ఏకగ్రీవం కాగా, 29 గ్రామ పంచాయతీలలో ఆదివారం పోలింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. 29 గ్రామ పంచాయతీ సర్పంచ్ ల పదవులకు 72 మంది అభ్యర్థులు, 300 వార్డుల కు గాను 24 వార్డులు ఏకగ్రీవం కాగా మిగిలిన 276 వార్డులకు 528 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు చెప్పారు. మండలంను నాలుగు జోన్ లు గా విభజించినట్లు చెప్పారు. ఆరు రూట్ లుగా ఏర్పాటు చేశారని చెప్పారు. ఎన్నికల కోసం 600 మంది పోలింగ్ సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. కొత్తకొత్తూరు గ్రామంలోని ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో 10 కౌంటర్ ల ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మండలంకు 27 బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం పని చేసే వారిని ఎన్నుకోవాలి

### సీపీఐ జాతీయ నాయకులు భాగం హేమంతరావు వెల్లడి

**నేలకొండపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:**

పంచాయతీ ఎన్నికలలో ప్రజల కోసం పని చేసే వారిని ఎన్నుకోవాలని సీపీఐ జాతీయ నాయకులు భాగం హేమంతరావు వెల్లడించారు. మూటాపురం గ్రామంలో కూటమి అభ్యర్థి రామారావు విజయం



కాంక్షి స్తూ శుక్రవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అభ్యర్థులకు పూలు చల్లుతూ కుంకుమ దిద్ది హారతితో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భాగం హేమంతరావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి పట్ల అంకిత భావంతో పని చేసే నాయకుడును ఓటర్ లు ఎన్నుకోవాలని, మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మందుల లక్ష్మయ్య. శ్యామిలేటి శ్రీనివాసరావు, నామవరపు శివ, తాళ్లపల్లి వెంకన్న, శ్యామిలేటి కృష్ణ. రవికుమార్, రావెళ్ల కృష్ణారావు, భాగం మురళీ, ఇంటూరి ఆశోక్. గుగులోత్ వీరు, చావా రామయ్య, ఏలూరి కోటేశ్వరరావు తదితరులు

## కేజిబివి కళాశాలలో ఐఓఈ జేఈఈ క్యాంపు ప్రారంభం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ కేజీబివి కళాశాల యందు శుక్రవారం ఐఓఈ భాగంగా జేఈఈ క్యాంపుని డీఈవో గిరిరాజ్ గౌడ్ ప్రారంభించారు. ఈ క్యాంపులో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కేజీబివి లో ఉన్న పిల్లలు స్క్రీనింగ్ ఎగ్జామ్ ద్వారా 25 మంది పిల్లలు సెలెక్ట్ కావడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా కేజీబివి కమలాపూర్ నందు ఐఓఈ జేఈఈ క్యాంపు కొనసాగుతుంది.

## పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ విజయ భేరి

### సర్పంచ్ గా పూనెం కృష్ణ దొర గెలుపు

### 20 వార్డులలో 15 వార్డులు కాంగ్రెస్ కైవసం

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం లో జరిగిన తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూనెం కృష్ణ దొర గెలుపొందారు. అదేవిధంగా 20 వార్డులకు గాను 15 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మిగతా 5 వార్డుల్లో 3 వార్డులు బి ఆర్ ఎస్ కూటమి, ఒకటి టిడిపి కూటమి మరొక స్థానంలో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. భద్రాచలం పట్టణంలో మొత్తం 40 వేల 761 ఓటర్ ఉండగా అందులో పురుషులు 19,624 మంది ఓటర్లు మహిళలు 21136 మంది ఓటర్లు ఉన్నారు. అయితే గురువారం నాడు జరిగిన పోలింగ్లో 9475 మంది పురుషులు 10445 మంది మహిళలు మొత్తం 19920 మంది అనగా 48. 87 శాతం మంది తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు.మధ్యాహ్నం ఒంటిగంటకు ఎన్నికలు పూర్తయినప్పటికీ రాత్రి 7 గంటల వరకు కౌంటింగ్ ఏర్పాట్ల పేరుతో అధికారులు కాలయాపన చేయటంతో ఒక్కసారిగా రాజకీయ నాయకుల్లోనూ అభ్యర్థులను అయోమయం చోటు చేసుకుంది. అధికార పార్టీ చెందిన ఉన్నత నాయకులు ఆదేశాల మేరకు కావాలనే పోలింగ్ అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆరోపణలు కూడా వచ్చాయి. ఈ దశలో ఎట్టికేలకు రాత్రి 10 గంటలకు అధికారులు వార్డు మెంబర్ల లెక్కింపు పూర్తి చేసి ఫలితాలను విడుదల చేశారు. దీంతో ఒకసారి గా అభ్యర్థులలోనూ రాజకీయ నాయకులను ఉన్న ఉత్కంఠకు తెర తీశారు.గ్రామపంచాయతీ జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ సిపిఐ పార్టీల కూటమి తో పాటు బి ఆర్ ఎస్, సిపిఎం, గోండ్వాన గిరిజన సంఘం మరో కూటమిగా, బిజెపి తెలుగుదేశం జనసేన పార్టీలు మూడో కూటమిగా ఏర్పడి పోటీ చేశాయి. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి ఎమ్మెల్యే వెంకటరావు కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య తమ మధ్య ఉన్న విభేదాలను పక్కనపెట్టి కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం వ్యూహ రచన చేసి ఐక్యంగా విజయం కోసం కృషి చేయడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో విజయం సాధించారు.దీంతో భద్రాచలంలో ఉన్న మొత్తం 20 వార్డులలో మెజారిటీ వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ విజేతలుగా 1వార్డు నుండి చెంచు సుబ్బారావు, 2 వార్డు నుండి బొంబోతుల రాజీవ్, 3 వార్డు నుండి బొంత రమణ, 5వ వార్డు నుండి నర్రవాణి, 8వార్డు నుండి పెద్దినేని లక్షి ్మ , 9వ వార్డు నుండి కారం సుజాత, 10 వ వార్డు నుండి మిట్ట రాజు, 11 వ వార్డు నుండి భూక్య సుశీల, 12వ వార్డు నుండి కారం దుర్గారావు, 13వ వార్డు నుండి తాటి ఉదయ్ గెలుపొందారు. అలాగే 15వ వార్డు నుండి సున్నం ఈశ్వరి, 16వ వార్డు నుండి రత్నం కవిత, 17వ వార్డు నుండి సున్నం భూలక్షి ్మ, 18 వ వార్డు నుండి జగ్గా కుమారి, 20వ వార్డు నుండి నూకల కిరణ్ కుమార్లు, 19 వ వార్డు కాంగ్రెస్ కూటమికి చెందిన సిపిఐ పార్టీ అభ్యర్థి మహేష్ విజయం సాధించారు. 14వ వార్డ్ నుండి స్వతంత్ర అభ్యర్థి ఇలమల అశోక్ కుమార్ కాంగ్రెస్ అభ్యర్థి అరికెల తిరుపతిరావు పై విజయం సాధించారు.అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ కూటమి నుండి నుండి 4వ వార్డు బిఆర్ఎస్ బలపరిచిన సిపిఎం పార్టీ అభ్యర్థి బండారు శరత్ , 7 వార్డు అభ్యర్థిగా బిఆర్ఎస్ కు చెందిన కావూరి గోపి, 20వ వార్డు అభ్యర్థిగా సిపిఎం పార్టీ చెందిన ఇర్పాఅనసూయ ఎన్నికయ్యారు. అంతేకాకుండా బిజెపి టిడిపి జనసేన కూటమి ఉమ్మడిగా పోటీ చేయగా అందులో 6వార్డు నుండి తెలుగుదేశం అభ్యర్థి అబ్బినేని నేని వినీల రాణి విజయం సాధించారు. మొత్తం 20 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులు 15 మంది టిఆర్ఎస్ కూటమి అభ్యర్థులు ముగ్గురు, బిజెపి కుటమి అభ్యర్థి ఒకరు విజయం సాధించారు.అదేవిధంగా సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ కూటమి నుండి పూణేం కృష్ణ, బిఆర్ఎస్ కూటమి నుండి మానె రామకృష్ణ, బిజెపి కూటమి నుండి బానోత్ హరిచంద్ర నాయక్ తో పాటు పుణ్యం ప్రదీప్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. మూడు కూటమిల మధ్య పోటా పోటీగా జరిగిన సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి పూనెం కృష్ణ దొర సుమారు 1100ల ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకటరావు కౌంటింగ్ సెంటర్ కు చేరుకుని గెలిచిన సర్పంచ్, వార్డు మెంబర్లను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయం చేకూర్చిన భద్రాచలం ఓటర్లకు సర్వదా కృతజ్ఞతలుగా ఉంటామని, గెలిచిన తమ అభ్యర్థులు భద్రాచలం అభివృద్ధి కోసం కృషి చేస్తారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి అధిక నిధులు తీసుకువచ్చి భద్రాద్రిని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి తీరుతామని అన్నారు.






## పోస్టల్ బ్యాలెట్ సెంటర్ తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్

**కూసుమంచి, డిసెంబర్ 12 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలకేంద్రంలోని ఎంఆర్సీ సెంటర్ నందు శుక్రవారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ జీ శ్రీలత, రైతుశిక్షణ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ సరిత తహసీల్దార్ రవికుమార్,



ఎంపీడీవో జశ్వంత్ కుమార్ తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి శ్రీలత మాట్లాడుతూ ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బంది తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని కోరారు. ప్రతిఒక్కరు తమ ఓటు అధికారుల సూచనప్రకారం స్వేచ్ఛగా వేసేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జశ్వంత్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల విధులలో ఉండే సిబ్బందికోసం ప్రత్యేకంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగం కోసం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏ విధమైన ఆటంకం లేకుండా ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులతో పాటు తహసీల్దార్ రవికుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మిత్ర పక్షాల అభ్యర్థి కిషోర్ శివరాం నాయక్ కే పట్టం

**సారపాక, డిసెంబర్ 13, ప్రభాతవార్త:**

సారపాక గ్రామ పంచాయితీ కి జరిగిన ఎన్నికల లో కాంగ్రెస్, తెలుగుదేశం, సిపిఐ, సిపిఎం బలపర్చిన కూటమి అభ్యర్థి గుగులోత్ కిషోర్ నాయక్ సమీప ప్రత్యర్థి ధరవత్ చందు నాయక్ పై 2990 ఓట్ల తో ఘన విజయం సాధించారు. పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆశీస్సులతో బరిలోకి దిగిన కిషోర్ నాయక్ కు సారపాక ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. కిషోర్ నాయక్ కు 4945 ఓట్లు రాగా సమీప ప్రత్యర్థి చందు నాయక్ కి కేవలం 1955 ఓట్లు మాత్రమే వచ్చాయి. అత్యధిక వార్డులు కూటమి అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కిషోర్ కు మద్దతుగా గత కొన్ని రోజులుగా కాంగ్రెస్, తెలుగుదేశం, సిపిఐ,సిపిఎం,ఐటిసి ఐఎన్టియుసి , టిఎన్టియుసి, ఇండిపెండెంట్ నాయకులు కార్యకర్త లు గ్రామంలో విస్తృతంగా వాడ వాడలా తిరిగి , గతం లో సర్పంచ్ గా పనిచేసిన వారి కుంభకోణాలు, బ్లాక్ మెయిల్ రాజకీయాలు గురించి విశ్లేషించి కిషోర్ నాయక్ విజయానికి బాటలు వేశారు. సారపాక సమగ్ర అభివృద్ధికి, మానిఫెస్టో అమలు కు కట్టుబడి ఉన్నానని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ కి చెందిన కన్నెదారి రమేష్ ను ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# చేతిలో చెయ్యేసి చెప్పన్నా... మీ ఓటు నాకేనని

## నేను నాయకుడిని కాదు.. మీ సేవకుడిని ..

## ఇచ్చిన మాట తప్పనని ప్రమాణాలు ..

## అడిగినోళ్లకు మందు, బిర్యానీతో విందులు ..

## పంచాయతీ ప్రచారపర్వంలో ప్రలోభానిదే హవా




**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 12**

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జూలూరుపాడు మండలంలో మూడవ విడత ఈ నెల 17వ తేదీన పోలింగ్ జరగనుంది. అభ్యర్థులు తమ ప్రచారం ముగింపుకు మూడంటే మూడు రోజులే గడువు మిగిలి ఉంది. పోలింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్ది సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీపడుతున్న అభ్యర్థుల్లో రోజురోజుకీ టెన్షన్ పెరుగుతుంది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఖర్చు అవుతుందని తెలిసినా ఆర్థిక స్థోమత లేని వాళ్లు కూడా బరిలో నిలిచారు. ఓట్ల కోసం పైసలు ఎందుకు, ఇంటింటికి తిరిగి ఓట్లు అడుగుతా, అంతా నా వాళ్లే, గెలుపు నాదే అంటూ ధీమా వ్యక్తం చేసిన వారు చాలామంది ఉన్నారు. కానీ పోలింగ్ సమయం సమీపిస్తుండటంతో ప్రత్యర్థుల ప్రలోభపర్వాన్ని చూసి కొందరికి పైసలు కూడగట్టుకోక తప్పడం లేదు. కొందరు అప్పులు చేస్తుండగా మరికొందరు ఉన్న కొద్దిపాటి భూమిని తాకట్టు పెట్టడం, అమ్ముకోవడం వంటి సాహసాలు కూడా చేస్తున్నారు. ఎన్నికల్లో గెలిచి అధిపత్యంతో పాటు పేరు, ప్రతిష్టను పెంచుకోవడమే లక్ష్యంగా ఆలోచన చేస్తున్నారు. ఇప్పటికే గ్రామాల్లో సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు, తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం వరకు ప్రచారాలను ముమ్మరం చేశారు. ఇంటింటి ప్రచారంలో ఇళ్లకు వెళ్లిన అభ్యర్థులు అందరికీ తమకే ఓటు వేస్తామని ఓటర్లు చెప్తుండటంతో ఖంగు తింటున్నారు. చేతిలో చెయ్యేసి చెప్పన్నా.. నీ ఓటు నాకేనని.. అని అభ్యర్థిస్తున్నారు. కొందరు అభ్యర్థులు అయితే మీ వార్డులో మీకు ఉన్న సమస్యలు అన్ని తీరుస్తా, మీకు అవసరమైతే ఆఫీసుల్లో పని ఉన్నా నేనే వెళ్లి పరిష్కరిస్తా, నన్ను నమ్మి ఓటేయండి, సేవ చేసే అవకాశం ఇవ్వండి అంటూ ప్రమాణాలు కూడా చేస్తున్నారు. ఓటర్లను ఓట్లు అభ్యర్థించటం ఒక భాగమైతే ఇంటింటి ప్రచారంలో తన వెంట తిప్పుకునేందుకు అభిమానులకు ఖర్చు కూడా భారంగా మారుతుంది. సాయంత్రం వేళ కచ్చితంగా మందు పంపిణీ చేయడం, మరికొందరికి ఎంతో కొంత నగదు కానుకగా అభ్యర్థులు ఇవాల్సి వస్తుంది. ఇదీ కాక మందు, బిర్యానీ, విందు పార్టీలు పసందుగా మారాయి. ఇప్పటికే వాల్ పోస్టర్లు, డోర్ పోస్టర్లు, ఫ్లెక్సీలు, ఆటోలు వంటి ప్రచార ఖర్చు అభ్యర్థుల అంచనా మించిపోతుండగా ప్రచార ఖర్చు మరింత భారమవుతోంది. ఇదిలా ఉండగా ఓటర్లకు పైసలు పంపిణీ వ్యవహారం కూడా ఇప్పటికే చర్చనీయాంశంగా మారుతుంది. పోటా పోటీగా ఓటర్లకు డబ్బు పంచేందుకు సన్నద్ధం అవుతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఎన్నికల ప్రచారం, ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు చేస్తున్న కార్యక్రమాలు పల్లెల్లో పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. పల్లె పంచాయితీ ఎన్నికల రంగంలోకి దిగిన అభ్యర్థులు కొన్ని గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికలను మరిపించే విధంగా ప్రచారాన్ని సాగిస్తున్నారు. పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ పదవుల కైవసంతోపాటు ఆదిపత్యమే లక్ష్యంగా పంచాయితీ ఎన్నికలను పోరాటానికి వేదికగా మలచుకుంటున్నారు. పోలింగ్ సమయం సమీపిస్తుండటంతో అభ్యర్థుల్లో టెన్షన్ పెరగడంతో పాటు ప్రచార వేగాన్ని మరింత పెంచుతున్నారు.

# మండలంలో ఎన్నికల సందడి ..

## ఓటర్లలో పండగ వాతావరణం

## డబ్బులు-మద్యం పంపకాలతో రాజకీయ ఉత్కంఠ

## రేపు వెలువడనున్న సర్పంచుల భవితవ్యం

**ముదిగొండ ప్రభాతవార్త**

ముదిగొండ మండలమంతా రాజకీయ వేగం పుంజుకుంది. ఆదివారం పోలింగ్ జరగనున్న నేపథ్యంలో సర్పంచ్ అభ్యర్థులు చివరి గంటల్లో ప్రచారం, బుజ్జగింపులు, లెక్కలు, వాగ్దానాలు అన్నీ ఒకేసారి కొనసాగిస్తున్నారు. ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు కొందరు నాయకులు డబ్బులు, మద్యం పంపకాలకు జరుగుతున్నాయని గ్రామాల్లో పెద్దఎత్తున చర్చనీయాంశమైంది. ఎవరి పాకెట్ బలం ఎంత అన్నదాని మీదే గెలుపు ఆధారపడేలా రాజకీయం మారిపోతోందని ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇంత భారీ ఖర్చులు పెట్టి కూడా ఫలితం ఏవిధంగా వస్తుందో తెలియక సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులు ఆందోళనలో ఉన్నప్పటికీ.. ఓటర్లు మాత్రం ఎన్నికలను పండగగా మార్చుకున్నారు. గ్రామా పగ్గాలు అభ్యర్థుల చేతుల్లో ఉన్నా, తీర్పు మాత్రం ఓటర్ల చేతుల్లోనే ఉండటంతో రాజకీయ పరిణామాలు వేగంగా మారే అవకాశం ఉంది. రేపటి పోలింగ్ పూర్తి కాగానే ఈ రాజకీయ హోరాహోరీకి ముగింపు పలుకుతూ ఎవరి గెలుస్తారో వేచి చూడాల్సి ఉంది.

# ఉత్కంఠంగా సాగిన 14వ వార్డు కౌంటింగ్

## అధికార పార్టీ అభ్యర్థి అరికెల్లా తిరుపతిరావుపై

## గెలుపొందిన స్వతంత్ర అభ్యర్థి అశోక్

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలంలోని డిగ్రీ కళాశాలలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల కౌంటింగ్ లో 14 వార్డు ఫలితం అత్యంత ఉత్కంఠతను తలపించింది. అదే వార్డు తరుపున అభ్యర్థిగా పోటీ చేసిన ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు అరికెల్లా తిరుపతిరావుకు, అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ఇలమల అశోక్ కుమార్ కు సమానంగా ఓట్లు పోలయ్యాయి. దీంతో ఇరువర్గాలు పలు సందేహాలు తెలపడంతో ఎన్నికల అధికారులు మరలా రెండు సార్లు రీ కౌంటింగ్, ఒక సారి చెల్లని ఓట్ల పరిశీలన, బ్యాలెట్ పేపర్ పై వేసిన ఓటు గుర్తుల పరిశీలనను చేశారు. దీంతో వచ్చే స్పష్టతపై విశ్లేషకులు ఆసక్తిగా ఎదురుచూసారు. చివరిగా మరలా ఓట్లు సమానంగా పోలవ్వడంతో డ్రా పద్ధతిలో అభ్యర్థుల గెలుపును ఎన్నికల అధికారులు నిర్ణయించారు. స్లిప్పులో ఇలమల అశోక్ కుమార్ పేరు రావడంతో ఎన్నికల అధికారులు అశోక్ కుమార్ ను విజేయుడుగా నిర్ణయించారు. దీంతో అధికార పార్టీ అభ్యర్థి అరికెల్లా తిరుపతిరావు పరాజయం పొందారు. ఈ ఫలితం రావడానికి శుక్రవారం తెల్ల వారుజామున 3.30 గంటల సమయం పట్టింది. తీవ్ర ఉత్కంఠతతో ఎదురుచూసిన అశోక్ కుమార్ అభిమానుల ఆనందానికి అవధులు లేవు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ విజయం నా ఒక్కడిది కాదని, నా కోసం కష్టపడిన స్నేహితులది, సహచరులదని అభివర్ణించారు. ఓటు వేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలిపారు. వార్డు అభివృద్ధికి నా సాయశక్తుల కృషి చేస్తానని వెల్లడించారు.



# ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ట్రైబల్ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్

**చంద్రుగొండ, ప్రభాతవార్త**

చంద్రుగొండ మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను శుక్రవారం ట్రైబల్ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీ ఎన్నికల రాష్ట్ర పరిశీలకులు పశ్వేశ్వర రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా విద్యార్థుల వద్దకు వెళ్లి పాఠశాలలో ఉన్న వసతుల గురించి, విద్యార్థుల మెనూ గురించి, నేరుగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల భోజనశాలను వంటశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సరిపడా తరగతి గదులు డార్మెటరీ భవనం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించి వెంటనే అదనపు గదులను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు. అలాగే విద్యార్థులకు కాస్మెటిక్స్ సరఫరా సకాలంలో అందుతున్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏటీడీఓ చంద్రమోహన్, పాఠశాల హెచ్ఎం సునితా, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# ముక్కోటికి అన్ని ఏర్పాట్లు చేయాలి




## తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంకు విచ్చేయనున్న భక్తులు...

## వసతి, ఏర్పాట్లపై ఈనెల 15న సమీక్ష గోడ పత్రిక ఆవిష్కరించిన కలెక్టర్

**కొత్తగూడెం, డిసెంబర్ 12 ప్రభాతవార్త:**

ఈనెల 29, 30 వ తేదీలలో జరిగే ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు తెలిసే విధంగా దానికి సంబంధించిన గోడ పత్రికలు ఆవిష్కరించడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం నాడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని తన చాంబర్లో ఈనెలలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంనకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే విధంగా పూర్తి సమాచారం తెలియడానికి గోడపత్రికలను ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాకుండా రాష్ట్రమంతటా అంటించడం జరుగుతుందని అన్నారు. అలాగే భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాల గురించి, ఏర్పాట్లపై సోమవారం నాడు15 తేదీ మధ్యాహ్నం 3:30 గంటలకు సబ్ కలెక్టర్ రేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో డివిజనల్ లెవెల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ముక్కోటి ఏకాదశి కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంనకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాలపై సంబంధిత డివిజన్ అధికారులు పూర్తిస్థాయి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, అర్చక స్వాములు, సిబ్బంది పాల్గొన్నారు.